www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 4 - 11 - 2024 | సంపుటి : 21 | సంచిక : 46 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పొంగిన వాగు..

40 గ్రామాలకు నిలిచిన రాకపోకలు



**విజయవాడ, (నినాదం):** విజయవాడ పరిసర ప్రాంతాలు, ఎగువ ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్ని జలమయం అయ్యాయి. వాగులు, వంకలు పొంగి పొర్లాయి. గంపలగూడెం మండలం వినగడప కట్టెలేరు వాగు కు భారీగా వరద నీరు చేరింది. అయితే ఒక్కసారిగా వరద నీరు చేరడంతో వాగు ఉప్పొంగి ఉధృతిగా ప్రవహించింది. దీంతో తోటమూల– వినగడప మధ్య ఉన్న వంతెనపై వరద నీరు పోటెత్తింది. సమీప 40 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తోటమూల నుంచి వినగడప వెళ్లేందుకు సుమారు 30 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని వాహనదారులు అంటున్నారు. వంతెన వద్ద పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. వంతెనపై వరద ప్రవాహం తగ్గితే వాహనాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నం చేస్తున్నారు.


## 'తెలంగాణ' మార్కెట్ ఆక్రమిస్తున్న 'చైనా'..

**"జీరో" వ్యాపారంలో "హీరో"లు..**

చైనా వస్తువుల చలా"మణి"తో

"చైనా" వ్యాపారాలు కల..కల.. రాష్ట్రంలోని మార్కెట్ వెల..వెల..


తెలంగాణ వ్యాపారుల విల..విల...



- గంగుల రాంగోపాల్, బ్యూరో

హైదరాబాద్, నవంబర్ 3 (నినాదం)

వ్యాపార సామ్రాజ్య విస్తరణ లక్ష్యంగా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల పేరుతో ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్, శానిటేషన్, ప్లైవుడ్, సెల్ ఫోన్ తదితర "జీరో" దందాలతో "హీరో"లుగా చైనా వస్తువుల చలా"మణి"తో చైనా వస్తువుల మార్కెట్ కలకల లాడుతుండగా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారాలు వెలవెలబోతున్నాయని పలువురు వ్యాపారులు విలవిలలాడు తున్నారు. భారత దేశంలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని ఏలాలనే లక్ష్యంతో చైనా జీరో వ్యాపారం హీరోగా చలా"మణి" చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి కొడుతున్నారు. విడిభాగాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు జీఎస్టీ బిల్లు దేవుడెరుగు కనీసం ఆ దుకాణాల పేరుతో బిల్లులు ఇవ్వడం లేదని సమాచారం. తీసుకున్న వస్తువులకు బిల్లు తెల్లకాగితాలపై నల్ల గీతాలు గీసి ఇస్తున్నారు. నాసిరకం వస్తువుల విక్రయాలు కూడా ఆగకుండా సాగుతున్నాయి.



నాడు నగరాలకే పరిమితమైన చైనా వస్తువుల మార్కెట్ నేడు పట్టణాలు, పల్లెలకు బాగానే విస్తరించి తెలంగాణ జిల్లాల్లోని వ్యాపారాలను అతలాకుతలం చేస్తున్నట్లు పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు, పల్లెలకు చైనా వస్తువులను విక్రయిస్తూ సీఎస్టీ, జీఎస్టీ చెల్లించకుండా పన్నులను ఎగ వేస్తున్నా సంబంధిత శాఖల అధికారులు మామూళ్ల గమ్మత్తులో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని వ్యాపారులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాల్సిన పన్నులకు ఎగనామం పెడుతూ ఢిల్లీ, ముంబాయి ప్రాంతాల నుండి ప్రముఖ కంపెనీల పేరుతో నాసిరకం వస్తువులను దిగుమతి చేసుకొని అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఎలక్ట్రానిక్స్, హార్డ్ వేర్, శానిటైజర్, ఐరన్, ప్లైవుడ్, సెల్ ఫోన్ రంగాల్లో దశాబ్ద కాలం వ్యాపారాలు చేస్తున్న వారు ఆర్థికంగా ఎదగలేక చితికిపోతున్నారు. నాలుగైదేళ్ల కింద ఇక్కడ అడుగు పెట్టిన చైనా వస్తువుల వ్యాపారులు అడ్డగోలుగా లాభాలు అర్జించి అనేక ఆస్తుల కూడబెట్టు"కొని" ఉన్నారని ఇక్కడి వ్యాపారులు చెబుతున్నారు. కల్తీ వస్తువులు మార్కెట్లో విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టి దండిగా దండుకుంటున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. అయినా చైనా వ్యాపారులపై చర్యలు తీసుకునే నాధుడే కరువయ్యాడని వ్యాపారులు వాపోతున్నారు. కమర్షియల్ టాక్స్ అధికారులు కూడా ఈవ్యవహారంపై కనీసం పట్టించుకోకపోవడంపై ఇక్కడి వ్యాపారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు చైనా వ్యాపారుల నకిలీ దందాపై నిఘా పెట్టి వారి మోసాలను అరికట్టి స్థానికంగా ఉండే వ్యాపారాలపై చైనా వస్తువుల ప్రభావం పడకుండా చూడాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

## ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్మీయ సమ్మేళనలో పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి




**ఖమ్మం, నవంబర్ 3( నినాదం న్యూస్):** ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. ఆదివారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యా యులు, కార్మికులు, పెన్షనర్స్ (టిజిఈజేఏసి) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు. 12

## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




➤ 2వ పేజిలో..


## అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ..

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.5 వేల కోట్లు**

- గడ్డిపల్లిలో రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం మంత్రులు శంకుస్థాపన
- 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తాం
- 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు



యాదాద్రి, (నినాదం)

కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసు కువస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం పవర్‌ప్లాంట్ రివ్యూ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొ న్నారు. విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుస 02 రించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

## ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం..

సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారు?

కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఆగ్రహం




కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై ఆయన మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వారు.. కాళేశ్వరం మీద కక్షగట్టిన రైతుల పొట్టగొట్టినవాళ్లు పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు. సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఏకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరం పై కమిషన్‌లు వేసి విచారణ చేస్తున్న మీపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోతకొచ్చినా.... కోయలేక...

అకాల వర్షంతో అన్నదాత ఆగం

వరి పొలాల్లో నిలిచిన వర్షం నీళ్లు



- బురదలో దిగబడుతున్న కోత మిషన్లు
- తగ్గని వర్షం ఎఫెక్ట్
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు



**జయశంకర్, భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఆరుగాలం కష్టపడి పంటలు పండించే అన్నదాతకు అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్నాయి. పంట సాగు నుంచి మొదలు పంట చేతికందే వరకు ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఈసారి కాలం కలిసి వస్తుందని ఆశించిన అన్నదాతకు అకాల వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. కోతకచ్చిన దశలో పంట కోయలేని దుస్థితి ఏర్పడింది. వర్షాకాల సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సాగు చేసిన వరి పంట కోసే దశకొచ్చింది. అకాల వర్షాలు అంతలా అన్నదాతను భయపెట్టిస్తున్నాయి. ఎప్పుడు.. ఏ రూపంలో పంట పాడవుతుందో తెలియని పరిస్థితి. ప్రస్తుతం వరిపంట సాగు చేసిన రైతుల తిప్పలు చెప్పుకోలేకుండా ఉన్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు కోత దశకొచ్చిన పంట మడుల్లో నీళ్లు భారీగా నిలిచాయి. దీంతో రైతులు చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు అరిగోస పడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి వేలాది ఎకరాల వరి పంట నీటి పాలైంది. 02

### రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

- తడిసిన వడ్లను కొనుగోలు చేయడం లేదు
- వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు



02

### బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు..

ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,(నినాదం):** బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సందించారు. బీఆర్ఎస్ పదేళ్లలో ఇచ్చిన రెండు మేనిఫెస్టోలు.. తమ ప్రభుత్వ ఒక్కో మేనిఫెస్టో తీసుకుని చర్చకు రావాలి.. తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.



02

### వారి కోసమే రెడ్‌బుక్..

హోంమంత్రి అనిత మాస్ వార్నింగ్



02

## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది...

కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాం

ధాన్యం గోదాములు అందుబాటులోకి తెస్తాం

03

- ప్రతికూలికి ఈజీఎస్‌లో పని కల్పించాలి
- విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



మాట్లాడుతున్న మంత్రి సీతక్క

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

**రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.** ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1,000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిఎస్సిఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

## పవిత్రమాసం వేళ.. అపరిశుభ్రత ఎలా...?

గోదావరితీరంలో పడకేసిన పారిశుద్ధ్యం

- పుణ్యస్నానాలకు భక్తుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు...పాలక వర్గం
- కంపు కొడుతున్న కాళేశ్వర నదీతీరం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

**కార్తీక మాసం ప్రారంభమైన సమయంలో త్రివేణి సంగమమైన కాళేశ్వర క్షేత్రంలోని గోదావరినది తీరం కంపు కొడుతోంది. పవిత్ర మాసమైన కార్తీక మాసంలో గోదావరినదిలో నిత్యం పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది.** అయితే ఈమాసంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈక్రమంలో ఆలయ ప్రాంగణాలు, గోదావరినది తీరం పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు, పాలకులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.



03

# కోతకొచ్చినా....కోయలేక...

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం..

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గత రెండు రోజుల క్రితం భారీ వర్షం కురిసింది. గురువారం వాతావరణ శాఖ నమోదు చేసిన వర్షపాతం భూపాలపల్లి జిల్లాలో 224.6 మిమీ, ములుగు జిల్లాలో 125.8 మిమీ వర్షపాతం నమోదైంది. రెండు జిల్లాల్లో ఎక్కువగా రైతులు వరి పంటను సేద్యం చేశారు. కొంత విస్తీర్ణం పొట్ట దశలో ఉండగా సగానికి పైగా వరిపంట కోసే దశలో ఉంది. కురిసిన భారీ వర్షంతో వరి పంట నేలపై పడిపోయింది. తుఫాను ప్రభావంతో కురిసిన ఈ భారీ వర్షం రైతులకు కోట్ల రూపాయలు నష్టాన్ని తీసుకువచ్చినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొలాల్లో దిగబడుతున్న కోత మిషన్లు..

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు వరి మడుల్లో నీళ్లు నిలిచి వరికోత మిషన్లు దిగబడి పోతున్నాయి. దీంతో మిషన్? యజమానులు వరికోతకు వెనుకంజ వేస్తున్నారు. ఏజేన్సీ గ్రామాలకు చైన్? మిషన్లు రాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో వరి గెలలు ఎండిపోయి గింజలు రాలుతున్నాయి. ఒకవైపు పొలాల్లోకి వరికోత మిషన్లు దిగకపోవడం మరో వైపు కూలీలు దొరకక పోవడంతో



అన్నదాత పరిస్థితి దయనీయంగా మారింది.

చేతికచ్చే దశలో చేజారి పోయినట్లు..

పుట్టెడు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే దశలో నీటిపాలవడం చూసి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్?లో అంచనాలకు మించి రైతులు వరి పంట సాగు చేశారు. సీజన్? ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురువక పోవడంతో బోరుబావులు, చెరువులు, కుంటల కింద తక్కువ కాలంలో చేతికచ్చే వరి పంటను సాగు చేశారు. అయితే ఈ ఖరీఫ్ సీజన్?లో అనుకున్న దానికంటే అత్యధికంగానే వర్షపాతం నమోదు కావడంతో పంటలపై ప్రభావం చూపుతోంది. ఈ సారి వరి పంట భారీగా పెరగడంతో గాలి, వానకు పంట నేలవారి దెబ్బతిన్నది. వర్షాలు కురిసి గింజలు మొలకెత్తి పంట సగం కేడా చేతికందే పరిస్థితులు లేవని అన్నదాత విలపిస్తున్నాడు.

తగ్గని వర్షం ఎఫెక్ట్..

ఇప్పటికీ ఉపరితల ఆవర్తనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాకాలం ముగిసి చలి కాలంలోకి అడుగు పెడుతున్నా ఇంకా వర్షం ఎఫెక్ట్ తగ్గడంలేదు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు పడుతూనే ఉన్నాయి. బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడిన క్రమంలో తెలంగాణలో మరో రెండు, మూడు రోజులు వానలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 4 వరకు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు.

## శిల్పారామంలో జాయింట్ వీల్ విరిగిపడి మహిళ మృతి..
### మరొకరికి తీవ్ర గాయాలు



**అమరావతి,(నినాదం) :** తిరుపతిలోని తిరుచానూరు శిల్పారామంలో విషాదం చోటు చేసుకుంది. ఫన్‌రైడ్‌లో భాగంగా జాయింట్ వీల్ తిరుగు తున్న సమయంలో ఒక్కసారి క్రాస్‌వీల్ 20 అడుగుల పైనుంచి కిందపడింది. అందులో ఉన్న లోకేశ్వరి అనే మహిళ తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన మహిళను నిర్వా హకులు తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తు న్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యాదవుల ఐక్యతకు చిహ్నాం సదర్ : ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్,(నినాదం) :** యాదవుల ఐక్యతకు సదర్ వేడుక చిహ్నంగా నిలుస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్( అన్నారు. నారాయణగూడలో యాదవ సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే తొలిపూజను నిర్వహించి సదర్‌ను ప్రారంభిం చారు.ఆయన మాట్లాడుతూ 70, 80 సంవత్సరాల నుంచి సదర్‌ణు యాదవులు ఎంతో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ సదర్‌ను అన్నివర్గాల ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. హరియాణా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి పేరెన్నిక గల దున్నపోతులను తీసుకొచ్చి విన్యాసాలు నిర్వహించడం సదర్‌లో ప్రత్యేక ఆకర్షణ అన్నారు. వాటిని చూసేందుకు లక్షలాదిమంది ప్రజలు వస్తారని చెప్పారు.

## లక్డారంలో క్రషర్లు లేకుండా చూస్తా..



**పటాన్ చెరు,(నినాదం) :** క్రషర్ల కేంద్రంగా మారిన పటాన్ చెరు మండలం లక్డారంలో వాటిని తొలగించ డానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీ రఘునం దన్‌రావు అన్నారు. పటాన్ చెరు బిజెపి మండల అధ్యక్షుడు వీరేశం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లక్డారం లో క్రషర్లు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. ఒకటి రెండు గా ఉన్న క్రషర్ల సంఖ్య 34 కు చేరడం ఆందోళన కలిగిస్తుందన్నారు. రేపటి నుంచి తన పని మొదలు పెడ తానని, పొల్యూషన్ కంట్రోల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారు లకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అధికారులని గ్రామానికి తీసు కుని వస్తా, ఇదే గ్రామస్తుల సమక్షంలో క్రషర్ల తొలగింపుకు ప్రయ త్నిస్తానని చెప్పారు. క్రషర్లు తో ఈ ప్రాంతం మొత్తం దుమ్ముతో నిండి పోతున్నదని, పంటలు పండక పోగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని రఘునందన్ రావు అన్నారు. ఆదర్శ సంసద్ యోజన కింద ఎంపీ గ్రామాన్ని దత్తత తీసుకుని మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. గ్రామస్తుల ఐక్యంగా ఉండాలని, తనను ఎంపిగా గెలిపించడానికి భారీగా ఓట్లు వేసిన ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పటాన్ చెరు బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్, చంద్రశేఖర్ గౌడ్ తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ: భట్టి విక్రమార్క

**యాదాద్రి,(నినాదం) :** కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 2028-29 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.



శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళ జాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలి రాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..

"పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు. బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు.. 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం.

## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తాం

**వరంగల్,(నినాదం):** వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంత వాసులకు ఎయిర్పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఓ ఆర్ ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు లతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించుటకు ప్రణాళికలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళాక్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

చారిత్రక వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదివారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని పొంగులేటి దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు సత్య శారద, పి. ప్రావీణ్యలతో కలిసి భద్రకాళి బండ్ సుందరీకరణ , భద్రకాళి చెరువు, బొంది వాగు వరద నివారణ పనులను, భద్రకాళి మాడ వీధుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికతో, అధికారుల పర్యవేక్షణలో పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

భద్రకాళి చెరువులో కబ్జాలపై తప్పకుండా చర్యలుంటాయని అన్నారు. చెరువును కాలుష్య రహితంగా మార్చడం జరుగుతుందని, పూర్తిగా తాగునీటి జలాశయంగా మారుస్తామన్నారు. చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే కొంత స్పష్టమైన సమాచారం ఉందని, మళ్లీ క్షేత్రస్థాయిలో అధికారుల చేత సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఆక్రమణదారులపై, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జలాశయానికి సంబంధించిన వివరాలను అధికారులను అడగగా సరిగా స్పందించకపోవడంతో అధికారుల తీరుపై మంత్రి మండిపడ్డారు. మరోవైపు వరంగల్ నగరంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు.

త్వరలోనే నగరంలోని కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు.

వరద నివారణకు రూ.158 కోట్లు మంజూరు

భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం రూ.158 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. బొంది వాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియా లలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్ ను మంత్రి పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు. ఆలయాన్ని అనుకొని ఉన్న చెరువు ను అభివృద్ధి చేయడానికి పరిశీలించడం జరిగిందని, సుమారు 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పూడిక పేరుకుపోయి, చెరువు లోతు తగ్గి సమాంతరంగా మారడం కారణంగా నీరు నిలువ సామర్థ్యం తగ్గిపోయిందని, వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను అదేశిచడం జరిగిందని తెలిపారు.

భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సర్వే చేయించి అక్రమ నిర్మాణం తొలగిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, కుడా పిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు భీం రావు, సంతోష్ బాబు, సీతారాం, ఇరిగేషన్, కూడా, జిడబ్ల్యు ఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ.. కీలక మార్పులు

**ఆంధ్రప్రదేశ్, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జీఓఆర్టీ నెంబర్ 1884 జారీ చేశారు. చెరుకూరి శ్రీధర్‌ను వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.

జి లక్ష్మీషాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. అభిషిక్త కిషోర్‌కు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా అదరపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు వహించాలని ఉత్తర్వుల్లో వెల్లడించారు. విసి,ఎండీ ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం సీఈవో పోస్టులకు తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఇన్‌చార్జిలను నియమించాలని వైద్యారోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ యంత్రాంగం మీద పట్టు పెంచుకునే ప్రయత్నంలో భాగంగా ఈ బదిలీలు చేపట్టారు.



చర్యల్లో భాగంగా ఇప్పటికే ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఈరోజు (శనివారం) మరికొంతమంది ఐపీఎస్‌లను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## 'దౌర్భాగ్య స్థితిలో రేవంత్ సర్కార్'

**నిజామాబాద్, నవంబర్ 3(నినాదం):** తెలంగాణలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలతోపాటు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నాయకుడు ధర్మపూరీ అర్వింద్ నిప్పులు చెరిగారు. ఆదివారం నిజామాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీ ధర్మపూరి అర్వింద్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద ఒట్టేసి.. రైతులను రేవంత్ రెడ్డి నట్టేట ముంచారని మండిపడ్డారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీతోపాటు రూ. 500 బోనస్ హామీ ఏమైందని ప్రశ్నించారు.

ఆరు గ్యారెంటీలు సైతం అమలు చేయలేదంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రాలు కూడా తెరవ లేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ పాలన పూర్తిగా గాడి తప్పిందని విమర్శించారు. ఇక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వ్యవహార శైలి సరిగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు.



నవంబర్ 6వ తేదీ నుంచి చేపట్టనున్న కులగణన పకడ్బందీగా చేపట్టాలని రేవంత్ సర్కార్‌ను ఆయన డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో కేటీఆర్‌కు స్వాగతం పలకాలని ఈ సందర్భంగా ప్రజలకు అర్వింద్ సూచించారు. ఇక కేటీఆర్ త్వరలో చేపట్టనున్న ఈ యాత్ర.. పాదయాత్రా? లేకుంటే పదవులు యాత్రనా? అని ఎంపీ ధర్మపూరి అర్వింద్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ రెండింటిలో ఆయన చేసేది ఏ యాత్రతో వెంటనే స్పష్టం చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్‌ను అర్వింద్ డిమాండ్ చేశారు.

ఎన్నిక సమయంలో ఇచ్చిన అన్ని హామీలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్ అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. అలాగే వక్ఫ్ బోర్డు చట్టం అత్యంత దుర్మార్గపు చట్టమని పేర్కొన్నారు. పార్లమెంట చట్టాలను ఉల్లంఘిస్తే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తానంటూ హిందూ దేవుళ్ల మీద ఒట్టేసిన రేవంత్ రెడ్డి.. ముస్లిం దేవుళ్లు మీద ఎందుకు వెయ్యలేదో చెప్పాలని ఈ సంద్భంగా సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.

## ఒవైసీని ముస్లిం సోదరులే పట్టించుకోరు..
### ఆయన గురించి మాట్లాడి వేస్ట్ : జగదీష్ రెడ్డి




**హైదరాబాద్,(నినాదం) :** ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీని ముస్లిం సోదరులే పట్టించుకోరు. ఆయన గురించి మాట్లాడితే టైం వేస్ట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జాతకాలు మా దగ్గర ఉన్నాయి. అవి చెబితే వాళ్లు తట్టుకోలేరు. మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్న వ్యాఖ్యలపై జగదీష్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.ఎవరి జాతకాలు ఏంటో ప్రజలే నిర్ణయిస్తారు. మూసీ ప్రాజెక్టును మొదలు పెట్టింది మేమే. మేము చెప్పిన బడ్జెట్‌లోనే పూర్తి చేసే సత్తా మాకుందని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని ప్రేలాపనలు చేసినా మూసీ బాధితుల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి పేదలకు న్యాయం చేస్తామన్నారు.

## రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

**సిద్దిపేట, నవంబర్ 3,(నినాదం):** తెలంగాణ రైతును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్డును పడేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తడిసిన వడ్లను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. అయితే ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తడిసిన వడ్లు కొనుగోలు చేయ్యాలంటూ తీవ్ర ఒత్తిడి చేసిన విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు.

ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అలా.. అధికారంలో ఉన్నప్పుడు ఇలా వ్యవహరించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

వడ్ల కొనుగోలు కోసం కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ఈ రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. రైతుల పరిస్థితి గాల్లో దీపంలాగా మారిందన్నారు. రైతులకు వడ్ల కోసం మంచి బస్తాలు సైతం ఈ ప్రభుత్వం అందించడం లేదంటే.. ఈ ప్రభుత్వ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు.

రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడంతో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

## బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు..
### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,(నినాదం):** బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇచ్చిన హామీల మీద బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన రెండు మేనిఫెస్టోలు.. తమ ప్రభుత్వ ఒక్కో మేనిఫెస్టో తీసుకుని చర్చకు రావాలి.. తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.ఆదివారం గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పది నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని స్పష్టం చేశారు.కేసీఆర్ పదేళ్లలో పది సార్లు కూడా సచివాలయంలో కూర్చున్న దాఖలాలు లేవని విమర్శలు చేశారు. తెలంగాణకు ఎంత వడ్డీ ఉందనేది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల తర్వాత తేలిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ అభివృద్ధిని తుంగలో తొక్కారని మండిపడ్డారు. చివరకు అందరికి ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని చేతులెత్తేశారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## వారి కోసమే రెడ్‌బుక్..
### హెూం మంత్రి అనిత మాస్ వార్నింగ్

**తిరుపతి,(నినాదం):** నేరస్తులు సాంకేతికతను ఉపయోగించుకుని క్రైం చేస్తున్నారని హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. (ఆదివారం) తిరుపతిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల పోలీసు ఉన్నతాధికా రులతో సమీక్ష సమావే శాన్ని హెూం మంత్రి వంగలపూడి అనిత నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.



సాంకేతికంగా పోలీసు శాఖను ఎలా బలోపేతం చేయాలి, క్రైంను ఎలా కంట్రోల్ చేయాలనే అంశాలపై వివరంగా చర్చించినట్లు హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మహిళల మరణాలకు కారణమయ్యే వారికి భయం క్రియేట్ అయ్యేలా వ్యవహరిస్తామని హెూం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. స్మార్ట్ పోలీసింగ్‌కు మరో మూడువేల సీసీ కెమెరాలు తిరుపతిలో ఏర్పాటుకు యత్నిస్తామని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడానికి మళ్లీ టాస్క్‌ఫోర్స్ రంగంలోకి వస్తోందని... ఇందుకోసం డ్రోన్‌లను కూడా వినియోగించనున్నామని తెలిపారు. ప్రొసిజర్ దాటి వెళ్లిన వారికే రెడ్‌బుక్ అని... వైసీపీ నేతలు అందరూ బుజాలు తడుముకోవాల్సిన పని లేదని అన్నారు. రూ.500 కోట్లు ఖర్చుపెట్టి రుషికొండపైన అంత విలాసవంతమైన భవనం ఎవరి కోసం కట్టుకున్నారని హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు.

ప్రతి గింజను ప్రభుత్వమే...

# కొనుగోలు చేస్తుంది

## రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1,000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిఏస్సిఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌లతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతం లో ఎక్కువ సంఖ్యలో గోదాంలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పీఏసీఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడా లని అన్నారు. ఈ ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతు న్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

**ఉపాధి హామీకి 1370 కోట్ల కేటాయింపు...**

ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సీతక్క అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని , గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు పనులు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఓ సర్దార్ సింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వ చర్యలు : మంత్రి సీతక్క**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్‌ను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 16 సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచామన్నారు. ఏడేండ్ల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40 శాతం పెంచామ న్నారు. తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంటర్నేషనల్ స్థాయిలో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు. వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు. పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు. అనంతరం విద్యార్థులతో కలసి మంత్రి, ఎంపి, కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపిడిఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో 'మన్యం'

- పోలీసుల చూపు.... మావోయిస్టుల వైపు....
- గంజాయి వ్యాపారులకు కలసివస్తున్న కాలం
- ఏజెన్సీపై దృష్టి పెట్టని టాస్క్‌ఫోర్స్

"2026 మార్చినాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. మావోయిస్టుల స్థావరంగా భావించే ఛత్తీస్‌గఢ్ దండకారణ్య ప్రాంతానికి సరిహద్దుగా ఉన్న తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీసుల దృష్టి అంతా ఇపుడు నక్సల్స్‌ని తుదముట్టించే పనిపై నెలకొంది. అది అక్రమార్కులకి ముఖ్యంగా గంజాయి వ్యాపారులకి కలిసి వస్తోంది. భద్రాచలంలో నిఘా పెరగడంతో గంజాయి వ్యాపారులు రూటుమార్చి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, ఏటూరునాగారం మీదుగా వరంగల్, హైదరాబాద్ ప్రాంతాలకు గంజాయి రవాణా చేస్తున్నట్లుగా సమాచారం"

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** మన్యంలో నక్సల్స్ సమస్య గంజాయి వ్యాపారులకి బాగా కలిసివస్తోంది. పోలీసుల దృష్టి అంతా మావోయిస్టుల నిర్మూలనపైనే ఉండటంతో ఇక మనలను పట్టించుకునేవారు ఎవరనే ధీమాతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా గంజాయి వ్యాపారులు రెచ్చిపోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నక్సల్స్ ఏరివేతలో బిజీగా ఉన్న భద్రాద్రి, ములుగు జిల్లాల ఏజెన్సీ పోలీసుల కన్నుగప్పి గంజాయి వ్యాపారం మూడు లక్షలు పెట్టుబడి ఆరు లక్షలు లాభం అన్నట్లుగా ప్రచారం జోరుగా సాగుతోంది. చర్ల కేంద్రంగా రోజురోజుకి గంజాయి వ్యాపారం విస్తరిస్తున్న ట్లుగా విశ్వసనీయ సమాచారం. చర్లలో చాలా మంది ఒరిస్సా వాళ్ళు స్థిరపడ్డారు. ఒరిస్సాలోని గంజాయి వ్యాపారులు చర్ల వాళ్ళతో లింకులు పెట్టుకున్నట్లు సమాచారం. పట్టపగలే చర్లకి వ్యాపారులు కార్లు, మోటార్ బైక్స్‌పై గంజాయి తెస్తున్నట్లు సమాచారం. అట్టి గంజాయిని ఎవరి కీ అనుమానం రాకుండా వ్యాపారులు తమకి సహకరించే మహిళల ఇళ్ళలో దాచిపెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గంజాయి దాచిపెట్టినం దుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. పొద్దుపోగానే తమ సీక్రెట్ స్థావా రాలకు యువకులను రప్పించి ప్యాకెట్స్ రూపం లో వ్యాపారులు గంజాయి అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక వ్యాపారులు తమ ఏజెంట్ల ద్వారా ములుగు, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. చర్లలోని అంబేద్కర్ నగర్, సాయి నగర్, విజయ కాలనీ పరిసరాలు గంజాయి వ్యాపారానికి అడ్డాగా మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గంజాయి వ్యాపారంలో మహిళల పాత్ర..?**

కష్టపడే స్వభావం విడిచిపెట్టి వేగంగా డబ్బు సంపాదన ధ్యేయంగా కొందరు యువకులు గంజాయి వ్యాపారాలకు అలవాటుపడి ఈజీగా వచ్చిన డబ్బుతో మందు, విందు, పొందు అన్నట్లుగా ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈజీ మనీ కోసం గంజాయి వ్యాపారం చేస్తున్న యువకులు పోలీసులకు చిక్కకుండా రకరకాల ఎత్తుగడలు వేస్తున్నట్లుగా విశ్వసనీయ సమా చారం. ఎక్కువశాతం డ్రైవింగ్ ఫీల్డ్‌లోని యువకులు బ్యాచ్‌లు మెయింటైన్ చేస్తూ చర్లలో సాగుతున్న గంజాయి వ్యాపారంలో కీలకపాత్ర



పోషిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి వ్యాపారం లో మహిళల పాత్ర కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలు ఉంటే పోలీస్ చెకింగ్ ఉండదని కొందరు గంజాయి వ్యాపారులు గంజాయి రవాణా సమయంలో కార్లు లేదా ఆటోలలో మహిళలను ఎక్కించి యధేశ్చగా రవాణా చేస్తున్నట్లు సమాచారం. తెలివిగా మరికొందరు ఎవరికి అనుమానంరాని రీతిలో బస్సులు, ప్రైవేటు వాహనాలలో మహిళల ద్వారా గంజాయి రవాణా చేయిస్తున్నట్లుగా తెలుస్తోంది. తమ రహస్య గంజాయి వ్యాపారం గురించి ఎవరికి అనుమానం రాకుండా, ఒకవేళ ఎవరికైనా అనుమానం వచ్చి తనిఖీలు చేసినా తమ ఇళ్ళలో సరుకు దొరక్కుండా గంజాయి వ్యాపారులు చాలా తెలివిగా డబ్బు ఎరవేసి అత్యాశ పరులైన మహిళలలతో పరిచయాలు పెంచుకొని ఎవరికి అనుమానం రానిరీతిలో వారి ఇళ్ళలో గంజాయి దాచిపెడుతున్నట్లుగా సమాచారం. అట్టి గంజాయిని రాత్రివేళ రహస్యంగా వ్యాపారులు పట్టుకెళ్ళి గంజాయి మత్తుకి బానిసలుగా మారిన యువకులకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

**విద్యార్థులకు గంజాయి అలవాటు చేస్తున్న వ్యాపారులు...** ఇంతకు ముందు డ్రైవింగ్ ఫీల్డ్‌లోని వారే గంజాయికి అలవాటు పడినట్లుగా ఆరోపణలు ఉండేవి. కానీ ఇపుడు ఇంటర్, డిగ్రీ చదువుకునే విద్యార్థులు గంజాయి మత్తు కోసం ఉరుకులు, పరుగులు తీస్తున్నట్లుగా తెలుస్తోంది. డబ్బు సంపాదనే లక్ష్యంగా చర్లలో కొందరు గంజాయి వ్యాపారులు చదువుకొనే యువకులకు గంజాయి మత్తు అలవాటు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. పొద్దుపోతే చర్లలో గంజాయి అమ్మే అడ్డాల్లో బ్యాచ్‌ల హడావుడి మొదలవుతుంది. తమని కనిపెట్టి వీడియో, ఫొటోలు తీయడానికి విలేకరులు వస్తే దాడులు చేయమని గంజాయి వ్యాపారులు యువకులను రెచ్చగొడుతున్నట్లు సమాచారం. ప్రధానమైన మావోయిస్టుల సమస్య నిర్మూళనలో ఏజెన్సీ పోలీసులు బిజీగా ఉంటారు. కనుక తమ గురించి పట్టించుకోరని, టాస్క్ ఫోర్స్ దృష్టి కూడా తమ ప్రాంతంపై లేదని ఇక వచ్చే చిక్కల్లా విలేకరులతోనే కనుక తమపై నిఘా పెట్టిన విలేకరులను కనిపెట్టి తగిన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని గంజాయి వ్యాపారులు అలెర్ట్‌గా ఉంటున్నట్లు సమాచారం గంజాయి వ్యాపారులు ముందు చూపుతో మందు, విందు ఏర్పాటు చేసి యువకులతో బ్యాచ్‌లు మెయింటైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రణాళికాబద్ధంగా శివారు

# మున్సిపాలిటీల అభివృద్ధి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 19వ వార్డ్ లో సుమారు కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబడి బుచ్చి రెడ్డి, శంభీపూర్ కృష్ణ, మురళీ యాదవ్, సింహపురి కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీవర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## చశ్రీత్ పూజ స్టోర్‌ను ప్రారంభించిన మేయర్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఎల్ఐసి శ్రీనివాస్ దంపతుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చశ్రీత్ పూజా స్టోర్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటేష్, బట్ట మురళీ, లడ్డూ, గోల్కొండ శ్రీను, గణేష్, ప్రశాంత్, రమేష్, సురేష్, రవి స్వామి, మోహన్ రావు, రాములు, ఆనంద్, స్థానిక డివిజన్ మరియు ఆయా కాలనీ నాయకులు, స్థానిక నివాసులు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## పవిత్రమాసం వేళ...

# అపరిశుభ్రత ఎలా...?

- గోదావరితీరంలో పడకేసిన పారిశుద్ధ్యం
- పుణ్యస్నానాలకు భక్తుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు...పాలక వర్గం
- కంపు కొడుతున్న కాళేశ్వర నదీతీరం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** కార్తీక మాసం ప్రారంభమైన సమయంలో త్రివేణి సంగమమైన కాళేశ్వర క్షేత్రంలోని గోదావరినది తీరం కంపు కొడుతోంది. పవిత్ర మాసమైన కార్తీక మాసంలో గోదావరినదిలో నిత్యం పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ మాసంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో ఆలయ ప్రాంగణాలు, గోదావరినది తీరం పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు, పాలకులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గోదావరినదితో ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కార్తీక మాసం ప్రారంభం కాక ముందే నది తీరంలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. కానీ అలాంటి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నది తీరం కంపు కొడుతోందని భక్తులు వాపోతున్నారు. దేశంలో త్రిలింగ క్షేత్రంగా పేరున్న శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి నిత్యం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తూనే ఉంటారు. అయితే కార్తీక మాసం ఆరంభం కావడంతో ఈ మాసమంతా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు. అంతేకాకుండా కార్తీక మాసం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో వస్తూ దీపాలు



వెలిగించడం, గోదావరిమాత, ఉసిరి చెట్టుకు పూజలు చేయడం జరుగుతూనే ఉంటాయి. అయితే ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిసినా అధికారులు మాత్రం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు నెలకొంటున్నాయి.

**ఆదేశాలు బేఖాతర్..**

ఇటీవల దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ హనుమంతరావులు ఇక్కడి అధికారు లతో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వర ముక్తీ శ్వర స్వామి ఆలయ దర్శనం తర్వాత క్షేత్రస్థా యిలో పరిశీలిన చేసి గోదావరినది తీరంలో చెత్తాచెదారం వేయడానికి డ్రమ్ములు ఏర్పాటు చేయించారు. అయితే వాటి నిర్వహణ మూన్నాళ్ల ముచ్చటే అయింది. కనీసం డ్రమ్ముల్లో వేసిన చెత్తను తొలగించకపోవడంతో నదితీరమంతా చెత్త చెదారమే దర్శనమిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రతపై పర్యవేక్షణ లేకపోవడంతో గోదావరీనదితో పాటు తీరంలో వ్యర్థాలు, దుస్తులు, చెత్త వేస్తూ కలుషితం చేస్తున్నారు. కార్తీకమాసం ప్రారంభం కావడంతో భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిరించేందుకు వెనకడుగు వేస్తున్నారు. నదిలో వ్యర్థాలను చూసి స్నానాలు చేయడానికి సాహసించడం లేదు. కలుషితమైన నీటితో స్నానం చేస్తే వ్యాధులబారిన పడుతామనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వర క్షేత్రానికి నిరంతం భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నప్పటికి కార్తీక మాసంలో మాత్రం ప్రతి ఒక్కరు నదీ స్నానం, స్వామివారి దర్శనం ఆనవాయితీగానే ఉంటుంది. ఈ క్రమంలో అధికారులు, పాలక వర్గ సభ్యులు భక్తుల సౌకర్యాలపై దృష్టిసారించకపోవడం, నదీ తీరంలో పరిశుభ్రత చేయించకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. అనంతరం మీడియా సమావేశంలో పుట్ట మధు మాట్లాడుతూ కాటారం మండలంలోని దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు లేబర్ రూమ్‌లో ఉంచి సరి అయిన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వర రావు, పంతకాని సడవలి, నరివెద్ది శ్రీనివాస్ జక్కు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర క్షేత్రంలో కార్తీక సందడి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** కార్తీకమాసం ప్రారంభమైన తొలి ఆదివారం కాళేశ్వర క్షేత్రంలో కార్తీక సందడి నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. తెల్లవారు జాము నుంచే సుదూర ప్రాంతాలతో పాటు మహరాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు కాళేశ్వరం చేరుకోని త్రివేణి సంగమ గోదావరి నదిలో కార్తీక పుణ్యస్నానాలు ఆచరించి, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపాలు వదిలారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి, అభిషేకాలు,విశేష పూజలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు, ఉసిరి చెట్టు వద్ద లక్ష ముగ్గు, దీపాలు వెలిగించి, ప్రదక్షణలు చేశారు. ఆదివారం సెలవు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరాగా కాళేశ్వర క్షేత్రానికి కార్తీక శోభ సంతరించుకుంది.

# కాటారం పిహెచ్‌సీలో విచారణ చేపట్టిన ఎంక్వయిరీ టీం సభ్యులు



**కాటారం నవంబర్ 03 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆసుపత్రికి రిఫర్ అయిన గర్భిణీ స్త్రీ గురించి ఎంక్వయిరీ టీం సభ్యులు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఎన్ సీడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్ కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు రోజుల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా ఆసుపత్రికి రెఫర్ అయినా గర్భిణీ స్త్రీ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేశారు. విచారణలో వైద్యాధికారిణి డాక్టర్ మౌనికని రిఫరల్ అయిన గర్భిణీ స్త్రీ గురించి అన్ని వివరాలను అడిగి విచారణ చేశారు. జరిగిన విచారణ రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎన్ సీడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.ఈ విచారణ కార్యక్రమంలో ఎంక్వయిరీ టీం సభ్యులు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భారత సాయుధ తిరుగుబాటు పితామహుడు ఫడ్కే

## వాసుదేవ బల్వంత ఫడ్కే జయంతి



వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే... దేశంలో చాలా మందికి తెలియని, విని ఉండని పేరు. ఆ త్యాగ ధనుని గురించి చరిత్ర పుస్తకాలలో కూడా ఎక్కడా కనిపించదు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు బీజం వేసిన వ్యక్తి ఆయనే అని, తొలి దేశద్రోహం కేసు నమోదు కాబడింది ఆ ఉద్యమ కారుని మీదే అన్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు.

ఆంగ్లేయుల దురాగతాలను ఎదిరించి, శ్వేత జాతీయులపై తుపాకీ ఎక్కుబెట్టిన వీరుడు. బల ప్రయోగం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వేయాలని తీర్మానించి, అమలులో ప్రాణాలు అర్పించిన వీర యోధు డు. శక్తివంత మైన బ్రిటిష్ సామ్రా జ్యాన్ని ఒంటిచేత్తో ఎదిరించి, సాయుధ తిరుగు బాటును రేకెత్తించి, భారత్‌లో బ్రిటిష్ అధికారాన్ని నాశనం చేసి హిందూ రాజ్యాన్ని పునః స్థాపిస్తా నని ప్రతిజ్ఞ చేసిన మేరు నగ ధీరుడు. 1879 అక్టోబర్ 22న ఆంగ్ల ప్రభుత్వం మొదటి రాజద్రోహ నేరం మోపబడింది ఈ వీరుడి పైనే కావడం గమనార్హం.



వాసుదేవ బల్వంత ఫడ్కే (4 నవంబర్ 1845 17 ఫిబ్రవరి 1883) బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు. ఫడ్కే 1845 నవంబర్ 4న ప్రస్తుతం మహారాష్ట్ర లోని రాయ్‌గఢ్ జిల్లాలో ఉన్న పన్వెల్ తాలూకాలోని షిర్ధోన్ గ్రామంలో మరాఠీ చిత్పవన్ బ్రాహ్మణ రైతుకుటుంబంలో కుటుంబంలో జన్మించిన వాసుదేవ్, ప్రాథమిక విద్య తన గ్రామమైన షిర్ధోన్ లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యకు పూనాకు వెళ్ళగా ఆంగ్లేయులకు వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడు తున్నాడని 9 వ తరగతి లో బడి నుండి బయటకు పంపారు. పుణే నగరం చేరుకుని మిలటరీ అక్కౌంట్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా 15 సంవత్సరాల పాటు పని చేశాడు. సొంత గడ్డపై వ్యవసాయం చేస్తూ, రైతులపై అధిక పన్నులు విధిస్తున్న ఆంగ్లేయు లకు ఎదురు తిరిగాడు. వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యం పొందే లక్ష్యంతో కోలి, బిల్లు, దంగర్ ఆదిగా సుమారు 300 మంది ఆదివాసీ యువకుల సహాయంతో 'రామోషి' అనే విప్లవ తిరుగుబాటు బృందాన్ని రూపొందించి, వారికి యుద్ధ విద్యలపై శిక్షణ నిర్వహిం చాడు.

వాసుదేవ్ మొదట ప్రభుత్వ ఖజా నాలపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అలా కొల్లగొట్టిన డబ్బును రైతులకు, ఆదివాసీలకు పంచే వాడు. ఆయుధాలు సమకూర్చు కొనేవాడు. బ్రిటీష్ సైనికులపై హఠాత్తుగా జరిపిన గెరిల్లా దాడుల వల్ల ఏకంగా పుణె నగరం పైనే ఫడ్కే పట్టు సాధించి, పూనాలో బలవంతు డైన తిరుగుబాటు నాయకుడైనాడు. దానితో ఆంగ్లే యులు పెద్దసైన్యం పంపారు.
ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకకాలంలో అనేక దాడులను నిర్వహించడానికి వాసుదేవ బల్వంత ఫడ్కే ప్రణాళికలు రచించినా పరిమిత విజయాన్నే అందించాయి. ఒకసారి ఘనూరు గ్రామంలో సైన్యంతో నేరుగా తలప డ్డాడు. వాసుదేవ్ ను పట్టుకుంటే బ్రిటిష్ ప్రభుత్వం బహుమానం ప్రకటిస్తే... బొంబాయి గవర్నర్‌ను పట్టుకున్నందుకు ఫడ్కే ఎదురు బహుమానం ప్రకటించాడు. ప్రతి యూరోపియన్‌ని చంపినందుకు బహుమతిని ప్రకటించాడు.
కొన్ని రోజులు పూనాను వదిలి హైదరాబాద్ కు వచ్చాడు. అప్పుడు హైదరాబాద్ పై రోహిల్లాల తిరుగు బాటు జరుగుతున్నది. వాసుదేవ్ వారితో జత కట్టి నిజాంపై తిరుగుబాటు చేసాడు. రోహిల్లా లతో పాటు అరబ్బులు కూడా ఆయనతో చేతులు కలపారు. కాని ఆంగ్లేయుల గూఢ చారులు వాసుదేవ్ ఆచూకీ తెలుసు కున్నారు.

బ్రిటిష్ మేజర్ హెన్రీ విలియం డేనియల్, హైదరాబాద్ నిజాం పోలీసు కమిషనర్ అబ్దుల్ హక్ తదతరులు అవిశ్రాంతంగా ఆయన అచూకి కోసం వెతికారు. 20 జూలై 1879న పండార్‌పూర్ వెళ్తున్న ప్పుడు కలడ్గి జిల్లాలో జరిగిన తీవ్రమైన పోరాటంలో వాసుదేవ్ ను ఒక దేవాలయంలో బంధించారు.

ఫడ్కేని విచారణ నిమిత్తం పూణేకు తీసుకెళ్లారు. సర్వజనిక్ కాకా అని పిలువబడే గణేష్ వాసుదేవ్ జోషి ఆయన కేసును వాదించాడు. ఫడ్కేకి జీవిత ఖైదు విధించారు. ఆయన భారత్‌లో ఉంటే ప్రమాద కరమని గ్రహించి, జీవితాంతం ఏడెన్‌లోని జైలుకు తరలించారు. అతనికి సంకెళ్లు వేసి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. అక్కడ 13 ఫిబ్రవరి 1883న జైలు నుండి అతను తప్పించుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి స్వాధీనం చేసు కున్నారు బ్రిటీష్ పోలీసులు. అప్పటి నుంచి నిరహార దీక్ష చేస్తూ 17 ఫిబ్రవరి 1883న వాసుదేవ బల్వంత ఫడ్కే తుది శ్వాస విడిచాడు.

ఫడ్కే భారత సాయుధ తిరుగు బాటు పితామహుడిగా పేరు పొందాడు. స్వతంత్ర ఉద్యమంలో సహ సభ్యులకు స్ఫూర్తిని అందించాడు. ఈ సమయంలో ఆయన కార్య కలాపాలను బంకిం చంద్ర చటోపాధ్యాయ్ రచించిన దేశభక్తి నవల ఆనంద్ మఠ్ లో పొందు పరిచారు. కానీ అప్పటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దీన్ని ఆమోదించ లేదు. అందుకని ఈ అంశాలు తొలగించి పుస్తకాన్ని కుదించి ముద్రించా ల్సి వచ్చింది. 1984 లో, భారతీయ పోస్టల్ సర్వీస్ ఫడ్కే గౌరవార్థం 50 పైసల స్టాంపును విడుదల చేసింది. ఆయన గౌరవార్థం దక్షిణ ముంబై లోని మెట్రో సినిమా సమీపంలో ఒక చౌక్ పేరు పెట్టారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# ఢిల్లీ కాలుష్యానికి అంటుకున్న రాజకీయ బురద!


కాలుష్యం ఓ ప్రమాదకర భూతం. మానవ సమగ్రాభివృద్ధితో పాటు కాలుష్యం కూడా ప్రమాదకరంగా విస్తరిస్తున్నది. కాలుష్యానికి కారణంగా ఆధునిక మానవుడు నిలుస్తున్నాడు. మానవ తప్పిద కాలుష్యం పెరగడం రేపటి తరానికి శాపంగా మారుతున్నది. పల్లెల నుంచి పట్నాల వరకు కాలుష్య కోరలు బుసకొడుతున్నాయి. కాలుష్యం అంతటా ఉన్నప్పటికీ మహానగరాల కాలుష్య పరిస్థితులు ప్రాణాంతక స్థాయికి చేరడం ఓ హెచ్చరికగా తీసుకోవాలి.



ఢిల్లీ, ముంబాయి లాంటి మహానగరాల్లో కాలుష్య పరిమితులు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, తగు జాగ్రత్తలను పాటించని యెడల నగరవాసులు నరకం చూడనున్నారని భావించాలి. మానవాళితో పాటు సకల జీవకోటిని ప్రభావితం చేయగల కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాలు పథక రచన చేస్తుంటాయి. ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కాలుష్యం పెరగాలని భావించవు, ప్రోత్సహించవు. అయినా నేడు దేశ రాజధానిలో కాలుష్య పట్ల రాజకీయ నాయకుల ఆరోపణలు ఘాటుగా వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ బురద చల్లు కోవడం ఢిల్లీ సిఎమ్ ప్రారంభించింది.

ఢిల్లీ సిఎమ్ అతిషీ తీవ్ర ఆరోపణలు:
రాజధాని ఢిల్లీ మహానగరంలో కాలుష్యం విపరీతంగా పెరగడానికి భాజపా పాలిత రాష్ట్రాలే కారణమని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషీ తెలుపడం కొంత విస్మయాన్ని కలుగజేసేతున్నది. భాజపా పాలిత హర్యానా, యూపీ రాష్ట్రాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ వ్యర్థాలను విచక్షణారహితంగా, పెద్ద ఎత్తున కాల్చడంతో రాజధానిలో కాలుష్యం పలు రెట్లు పెరిగిందని ఆమె అన్నారు. అదే విధంగా ఆప్ పార్టీ పాలిత పంజాబ్‌లో వ్యార్థాల కాల్చివేత గణనీయంగా తగ్గిందని కూడా పేర్కొనడం విశేషం. ఢిల్లీ కాలుష్యం విషయంలో అతిషి చేసిన ఆరోపనలు అర్థరహితంగా ఉన్నాయని భాజపా నాయకులు ఖండించడం కూడా జరిగి పోయింది. ఈ విధంగా రెండు పార్టీలు ఒకరి మీద మరొకరు కాలుష్య ఆరోపణల బురద చల్లుకోవడం సమంజసంగా లేదని, కాలుష్యాన్ని తగించడానికి పార్టీలకు అతీతంగా నడుం బిగించాల్సింది పోయి ఇలా ఆరోపణలు చేసుకోవడం శుభ పరిణామం కాదని పౌర సమాజం విస్తు పోతున్నది.

ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యం:
నేడు ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీలో కాలుష్యం అనుమతులకు మించి మూడు రెట్లు పెరిగిందనే ప్రమాదకర విషయాలను బయట పెట్టడంతో నగరవాసులు భయంతో కంపించిపోతున్నారు. పిఎం 2.5 కాలుష్య స్థాయి 0 నుంచి 60 ఘనపు మీటరుకు మైక్రోగ్రామ్స్ ఉండాలని, కావి నగరంలోని నోయిడా, గుర్గావ్ లాంటి కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకరంగా 125 వరకు నమోదు అవుతున్నదని గమనించారు. ఢిల్లీలో గాలి కాలుష్యం పెరిగినప్పటికీ, వ్యవసాయ



వ్యర్థాలను కాల్చివేయడం మాత్రం కొంత తగ్గినట్లు తెలుస్తున్నది. పంజాబ్‌లో వ్యర్థాల కాల్చివేత గణనీయంగా తగ్గినట్లు, యూపీలో మాత్రం గత ఏడాదితో పోల్చితే నేడు కొద్దిగా పెరిగిందని తెలుస్తున్నది. వ్యర్థాల కాల్తివేత కట్టడికి ప్రభుత్వాలు తీసుకుంటున్న పలు చర్యలతో (ఫైన్ విధించడం, తప్పు చేసిన వారిపై కేసులు పెట్టడం లాంటివి) మూడు రాష్ట్రాల్లో పిఎం 2.5 దగ్గడం గమనించారు. 2024లో పంజాబ్, హర్యానాలతో పోల్చితే యూపీలో 1,581 వ్యర్థాల కాల్చివేతలు జరిగాయని తెలుస్తున్నది.

రానున్న చలికాలంలో కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉన్నందున నేటి నుంచే కట్టడి చర్యలు తీసుకోవడం ప్రారంభించాలి. వ్యవసాయ వ్యర్థాల కాల్చివేతతో 10 శాతం కాలుష్యం మాత్రమే జరుగుతున్నందున నగరంలో ఇతర కాలుష్య కారణాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా తగు జాగ్రత్తలు/చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు, పౌర సమాజం గుర్తుంచుకోవాలి.

**- డా : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# హనుమ పాత్రలో సజీవుడు జనార్ధన్ రావు

అర్జా జనార్ధనరావు (డిసెంబర్ 21, 1926 – నవంబర్ 4, 2007) ప్రసిద్ధ తెలుగు నాటక, సినిమా నటుడు. ఆయన ఎక్కువగా పౌరాణిక చిత్రాలలో హనుమంతుడు వేషంతో మంచిపేరు సంపాదించు కున్నాడు. హనుమ అనగానే గుర్తువచ్చే విధంగా ఆయన నటన ఉండేది.



అర్జా జనార్ధన రావు1926 డిసెంబరు 21న కాకినాడలో జన్మించాడు. స్వస్థలంకాకినాడలోనే బి.ఎ., బి.ఎస్.సి చదువుకున్నాడు. చదువుకొనే సమయంలోనే ఆయనకు నాటక రంగంలో కొంత అనుభవం కలిగింది. ఆయనకు చిన్నతనం నుండి ఆటలమీద, కసరత్తులు చేయడం మీద ఉత్సాహం ఉండేది. ఆ ఉత్సాహమే ఆయనను మిస్టర్ ఆసియా, మిస్టర్ హెర్క్యులస్ (1954), మిస్టర్ ఇండియా (1955)గా ఎన్నిక చేసింది. ఇతడు శబ్దగ్రహణ శాఖలో డిప్లొమా చదివి కొన్నాళ్ళు శ్యామలా స్టుడియోలో రికార్డిస్ట్‌గా పనిచేశాడు.
లవకుశ (1963)బీ శ్రీకృష్ణావతారం (1967)బీ వీరాంజనేయ (1968)బీ శ్రీ రామాంజనేయ యుద్ధం (1974)బీ
ముత్యాల ముగ్గు (1975)బీశంకరా భరణం (1979)బీ త్యాగయ్య (1981)బీ శ్రీ ఆంజనేయ చరిత్ర (1981)బీ దేవాంతకుడు (1984)బీ తదితర చిత్రాలలో జనార్ధన్ రావు విభిన్న పాత్రలు పోషించారు. 2007 నవంబరు 4 (వయసు 80)న ఆయన మరణించాడు. డిటెక్టివ్ నవలా రచయిత విశ్వప్రసాద్ కథ, మాటలు సమకూర్చిన, 1969 జూలై 25న సినిమా విడుదలైన, కృష్ణ, గుమ్మడి, ఎస్వీ రంగారావు, వాణిశ్రీ లు ప్రధాన పాత్రధారులుగా ఉన్న జగత్ కిలాడీలు' చిత్రంలో జనార్ధన్ రావు భిన్నమైన పాత్రలో నటించాడు. ఈ సందర్భంగా రామాంజనేయ యుద్ధం చిత్రంలో ఒక పాటను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. జనార్ధన్ రావు ... ఆంజనేయ పాత్రలో లీనమై నటించగా, ఆ సన్నివేశంలో, ఆయన హావభా వాలు నాటి సినిమా ప్రియులు ఎన్నటికీ మరచి పోలేనివి. 1975లో పొట్లూరి వెంకట నారాయణ, ఎస్.ఎస్.మూర్తి కలిసి శ్రీరామాంజనేయ యుద్ధం పేరుతో కలర్ సినిమా నిర్మించారు. బాపు దర్శకత్వం వహించిన సినిమాకు ముళ్లపూడి వెంకటరమణ మాటలు రాయకుండా ఉన్న అరుదైన సినిమా శ్రీ రామాంజనేయ యుద్ధం. బాపు-ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వచ్చిన తొలి సినిమా శ్రీరామాంజనేయ యుద్ధం. గతంలో గబ్బిట వెంకటరావు రాసిన పద్యనాటకం లోని పద్యాలను యథాతథంగా వాడడంతో సంభాషణలు కూడా అతని చేత రాయించారు. ఎన్టీఆర్ రాముడిగా, అర్జా జనార్ధనరావు ఆంజనేయుడుగా, బి.సరోజదేవి సీతగా, ధూళిపాళ్ల యయాతిగా నటించిన ఈ చిత్రానికి కె.వి.మహదేవన్ సంగీతం సమకూర్చారు. ఇందులో ఆంజనేయుడు ఆలపించే రెండు ఆర్ద్రమైన పాటలను వినూత్నంగా ఉంటుందని రఘురామయ్య చేత పాడించారు. వాటిలో మొదటిది 'రామ నీలమేఘ శ్యామా కోదండరామా' కాగా, రెండవది 'శరణు శరణయా జానకిరామా, కరుణ జూపవా మారుతిపై సాకేత సార్వభౌమా' అనే పాట. ఈ రెండవ పాటకు కె.వి. మహ దేవన్ ఒక హిందీ పాట బాణీని అనుకరించడం వింతగా చెప్పుకున్నారు. అందుకు కారణం...మహదేవన్ ఎప్పుడూ ముందుగా ఇచ్చే బాణీకి పాట స్వరపరచ లేదు. కవి రాసిన ఎటువంటి పాటకైనా అద్భుతంగా బాణీలు కట్టటం మహదేవన్ నైజం. తద్భిన్నంగా 'సాకేత సార్వభౌమా' పాటకు మహదేవన్ అనుకరించిన హిందీ పాట 1964లో రాజశ్రీ ప్రొడక్షన్స్ నిర్మాత తారాచంద్ బరజాత్యా సత్యన్‌బోస్ దర్శకత్వంలో నిర్మించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం 'దోస్తీ'లో మహమ్మద్ రఫీ పాడిన 'చాహూంగా మై తుఝ్జే సాంఝ్ సవేరే...ఫిర్ భి కభీ అబ్ నామ్ కో తేరే ఆవాజ్ మై న దూంగా' మహదేవన్ అనుకరించడాన్ని విశేషంగా చెప్పుకుంటారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## అశయంకోసం జీవిస్తే
# ఆనందం

ఆనందం కొంటె దొరకదు
మన మనసే ఆనందానికి
పుట్టినిల్లుజి
మన ఆలోచనలే
అభివృద్ధికి ఆయువు పట్టు
నెగెటివ్ ఆలోచనలు
మానుకోజి
ఆందోళనలపై అధుపును
పెంచుకో
ఆప్యాయత అనురాగాలు
పంచుకో
మన విశ్వాసమే
విజయానికి రాచబాట
జీవితంలో అనందంగా
వుండే వారు
ఇతరులను ప్రేమిస్తారు
సహనం సహకారం
వారి జీవన శైలిలో
అంతర్భాగం
పట్టుదల ప్రగతి శీలతే
వారి కార్యాచరణ
పరుల హితమే
తమ అభిమతంగా
పరోపకారమే ప్రగతికి
మార్గంగా
సామాజిక సంక్షోభాలను
అడ్డుకుంటూ
సమాజ సంక్షేమమే
ధ్యేయంగా
సమాజ మార్పే లక్ష్యంగా
సొంతలాభం మానుకొని
పొరుగు వారికి సాయపడే
దృక్పథంతో ముందుకు
సాగుతారు
ఆపదలో ఉన్న వారిని
ఆదుకోవడం
వ్యక్తిగత లాభం కొరకు
కాకుండా
ఒక ఆశయం కోసం
పనిచేస్తారు
స్వార్థాన్ని మాని
సమాజ హితమే
అభిమతంగా
త్యాగాలుజి
సమర్పణ భావం
నిత్య ఆనందానికి
ఆలంభణ



**-నేదునూరి కనకయ్య**
**(నేదునూరి కళ్యాణ్)**
**ఫ్రీలాన్స్ రైటర్ రచయిత**
**సామాజిక ఆర్థిక విశ్లేషకులు**
**కరీంనగర్**
**9440245771**

# అసమాన మేధావి....శకుంతలా దేవి

## మానవ కంప్యూటర్ శకుంతలా దేవి జయంతి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసిద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి.

శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 %–%ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావ ధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు.
బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించ బడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్య లను పరిష్కరించడంలో నిపుణురాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు.
శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వర లోనే విడిపోయింది. అయితే ఈ



ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది. 1977 లో ది వరల్డ్ ఆఫ్ హెూమో సెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వే షించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సము చితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు. 1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు. 1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కో వడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు. 1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18,947,668,177,995,426,462,773,730...సమాధానం ఇచ్చారు. ఆలా గిన్నీస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది.
ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వ విద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు. గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజ గణితం వంటివాటిని చెబుతారు. ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవిశ్రాంతంగా కృషి గణిత శాస్త్రం లో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# సోమ, మంగళవారాల్లో పిఠాపురంలో పవన్ పర్యటన

**సొంత నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**అధికారులతో సమీక్ష, జనసేన నాయకులతో సమావేశం**

**సోమవారం రాత్రి చేబ్రోలులోని తన నివాసంలో బస**




**అమరావతి, నవంబరు 3 (నినాదం న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల పాటు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సోమ, మంగళ వారాల్లో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 4వ తేదీ ఉదయం 11:30 గంటలకు రాజమండ్రి ఎయిర్ పోర్ట్ లో విమానం దిగనున్న పవన్ కల్యాణ్.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గొల్లప్రోలు జిల్లా పరిషత్ స్కూలుకు చేరుకుంటారు. స్కూలులో సైన్స్ ల్యాబ్ ప్రారంభించి గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ, సూరంపేట హ్యాబిటేషన్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. నియోజకవర్గం అభివృద్ధిపై అధికారులతో సమీక్ష జరపనున్నారు. అనంతరం జనసేన నేతలతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు చేబ్రోలులోని తన నివాసంలో పవన్ విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం పిఠాపురంలో ఆర్ఆర్ బీహెచ్ఆర్ డిగ్రీ కాలేజీ, బాదం మాధవ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రారంభోత్సవం, టీటీడీ కల్యాణమండపం, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతు పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన చేస్తారు. సోమవారం రాత్రి చేబ్రోలులో బసచేస్తారు. మంగళవారం ఉదయం కొత్తపల్లి పీహెచ్ సీలోని ఔట్ పేషెంట్ విభాగానికి, యు.కొత్తపల్లి మండలంలోని పలు పాఠశాలలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపనలు చేస్తారు. మధ్యాహ్నం 1 గంటకు తిరిగి చేబ్రోలుకు చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు 3 గంటలకు రోడ్డు మార్గంలో రాజమండ్రి ఎయిర్ పోర్టుకు, అక్కడి నుంచి విమానంలో విజయవాడకు వెళ్తారు.

# రాష్ట్రంలో అధికారంలో ఉన్నది అన్న కాదు... శకుని : విజయసాయిరెడ్డి

**- ఆసక్తికర ట్వీట్ చేసిన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి**

**- జెండా కూలీల్లారా... నేనూ మీలో ఒకడ్ని అంటూ ట్వీట్**

**- ఎంత కొట్టుకున్నా ఉపయోగం లేదు అంటూ వ్యాఖ్యలు**



**చిత్తూరు, నవంబరు 3 (నినాదం న్యూస్):** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి "నా ప్రియమైన జెండా కూలీల్లారా... నేను కూడా మీలో ఒకడ్ని" అంటూ ఆసక్తికర ట్వీట్ చేశారు. "మనం ముందుగా పోరాడా ల్సింది బానిసత్వం నుంచి విముక్తి కోసం... ఎందుకంటే లాభాల్లో వాటా మన కూలీలకు ఇవ్వరుగా! కూలీలకు కూలీ మాత్రమే గిడుతుంది. ఎంత కొట్టుకున్నా ఉపయోగం లేదు. రాష్ట్రంలో అధి కారంలో ఉన్నది అన్న కాదు.. శకుని. వైసీపీ, జగన్ అధికారంలోకి వస్తే, ఆయన ఆశీస్సులతో నేను కేంద్రంలో మంత్రినయితే... చట్ట సవరణ చేసి కార్మి కులను, కూలీలను లాభాల్లో భాగస్వాములను చేస్తాం. లాభాల్లో 10 శాతం వాటా ఇవ్వడమే కాకుండా, దాన్ని తప్పనిసరి చేస్తూ, దానిపై పన్ను కూడా మిన హాయింపు చేస్తాం" అంటూ విజయసాయిరెడ్డి ఆదివారం తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# పేద వర్గాలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..

**వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ అవసరం లేదు**

**విశాఖలో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష**

**వంద గజాల్లోపు ఇళ్లకు ప్లాన్ మంజూరు అవసరం లేదని చెప్పిన మంత్రి**

**300 గజాలలోపు గృహాలకు సులువుగా అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు**

**అమరావతి, నవంబరు 3 (నినాదం న్యూస్):**



పేద గృహ నిర్మాణదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నగరాల్లో నిర్మించే వంద గజాల్లోపు గృహాలకు ప్లాన్ మంజూరు ప్రక్రియను ప్రభుత్వం మినహాయించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. అంటే రెండు సెంట్ల లోపు ఇళ్ల నిర్మాణం చేసుకునే వారు ప్లాన్ మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. శనివారం ఆయన విశాఖ జిల్లా ఇన్ చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్‌తో కలిసి జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద, మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను తొలగించేలా భవన నిర్మాణ అనుమతుల విధానాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. 300 గజాల్లోపు గృహాలకు ఈజీగా ప్లాన్ అప్రూవల్ వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. వివిధ అంశాలపై అధికారులతో మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గుంతల్లేని రోడ్లే ధ్యేయం

**- జిల్లాలో రూ.6.72కోట్లతో 482కి.మీ బీటీ రోడ్లకు మరమ్మతు పనులు**

**- కలెక్టర్ సుమిత్‌కుమార్**

**చిత్తూరు, నవంబరు 3 (నినాదం న్యూస్):**
రోడ్డుప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లాలోని రహదారులను గుంతల రహితం చేయడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. రోడ్డుప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లాలోని రహదారులను గుంతల రహితం చేయడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. శనివారం చిత్తూరు నగరంలోని ఎఫ్‌సీఐ గోడౌన్ వద్ద స్టేట్ హైవే బీటీ రోడ్డుపై ఉన్న గుంతలను మరమ్మతు చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మేయర్ అముదతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్అండ్‌బీ పరిధిలో రోడ్ల మరమ్మ తులకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులోభాగంగా రూ. 5.42 కోట్లతో 482 కిలోమీటర్ల బీటీ రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించడం జరిగి ందన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి రూ. 19 లక్షలతో 12.5 కిమీ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గుర జాల జగన్మోహన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సీఎం చంద్రబాబు ఈ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మాజీ మేయర్ కఠారి హేమలత, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాసులు, డీఈ నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార ఘటనలను రాజకీయం కోసం వాడుకుంటున్నారు

**• హోంమంత్రి అనిత**



**తిరుపతి, నవంబరు 3 (నినాదం న్యూస్):**
వడమాలపేటలో చిన్నారిపై హత్యాచారం చాలా బాధాకరమని హోంమంత్రి అనిత అన్నారు. ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇవాళ (ఆదివారం) బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. మహిళలు, చిన్న పిల్లలపై అత్యాచార ఘటనలను వైసీపీ నేతలు రాజకీయం కోసం వాడుకుంటున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆ పార్టీ నేతలు రాజకీయ రాబందుల్లా మారిపోయారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కామాంధులు రెచ్చిపోయిన ప్రతి చోటకు చేరి వారిపై అఘాయిత్యాలను తమకు అనుకూలంగా వాడుకోవాలని చూస్తున్నారని హోంమంత్రి ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో పోలీసు, సీసీ కెమెరాల వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని అనిత మండిపడ్డారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి అధికార పార్టీపై అవాకులు, చవాకులు పేలిన వైసీపీ నేతలు షర్మిల వద్దకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మహిళలకు అండగా ఉంటామని చెప్తున్న ఆ నాయకులంతా అన్న (జగన్) చేతిలో మోసపోయిన షర్మిలకు అండగా ఎందుకు నిలబడలేదని అనిత మండిపడ్డారు. వడమాలపేటలో చిన్నారిపై హత్యాచారం చాలా బాధాకరమని హోంమంత్రి అనిత అన్నారు. ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇవాళ (ఆదివారం) బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ కేసులో నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని అనిత అన్నారు. మూడు నెలల్లో శిక్ష పడేలా ప్రత్యేక కోర్టుకి కేసుని తీసుకెళ్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. నిందితుడికి వ్యతిరేకంగా పటిష్టమైన సాక్ష్యాధారాలను ఇన్ టైంలో పోలీసులు నివేదిస్తారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రకటించిన రూ.10లక్షల చెక్కును వారికి అందజేశారు. చిన్నారి తల్లి కోరిన మేరకు ఇల్లు, బాలిక తండ్రికి ఉద్యోగం కల్పిస్తున్నామని చెప్పారు. ఏపీలో గంజాయి సాగు అరికట్టేందుకు డ్రోనులు వినియోగిస్తున్నట్లు అనిత వెల్లడించారు. గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు త్వరలో ప్రత్యేక కిట్లు అందుబాటులోకి రానున్నట్లు ఆమె చెప్పు కొచ్చారు. అభంశుభం తెలియని చిన్న పిల్లను చాక్లెట్ పేరుతో తీసుకెళ్లి హత్యాచారం చేయడం తల దించుకునే చర్య అని ధ్వజమెత్తారు. కేవీబీ పురం మండలానికి చెందిన దంపతులు బతుకుదెరువు నిమిత్తం ఇద్దరి పిల్లలతో కలిసి అత్తగారి ఊరైన వడమాలపేట మండలానికి నెల రోజుల క్రితం వచ్చారు. చిన్న పిల్లలిద్దరినీ వారి అమ్మమ్మ వద్ద ఉంచి ఇరువురు పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే పిల్లలకు మామ వరసయ్యే సుశాంత్ అనే వ్యక్తి తరచూ వారి వద్దకు వచ్చేవాడు. శుక్రవారం సాయంత్రం చాకెట్లు ఇస్తానని చెప్పి మూడున్నరేళ్ల బాలికను పాఠశాల సమీపానికి తీసుకెళ్లాడు. అనంతరం అత్యాచారం చేసి అతి దారుణం హత్య చేశాడు. మృతదేహాన్ని మురుగు కాలువలో పడేశాడు. అదే రోజు సాయంత్రం పని నుంచి ఇంటి వచ్చిన బాలిక తల్లిదండ్రులకు కుమార్తె కనిపించలేదు. దీంతో వారు ఎంత వెతికినా చిన్నారి ఆచూకీ లభించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. దీంతో హత్యాచార ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే వారికి రూ.10లక్షలు ప్రకటించారు. ఈ మేరకు ఇవాళ హోంమంత్రి అనిత బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ఏనుగుల గుంపు



**విజయనగరం, నవంబరు 3 (నినాదం న్యూస్):**
: పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల గుంపు హల్ చల్ చేస్తూ.. కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పార్వతీపురం మండలం, నర్సిపురం సమీపంలో కొబ్బరి తోటను ఏనుగుల గుంపు పుర్తిగా ధ్వంసం చేసింది. దాదాపు రెండు వందల కొబ్బరి చెట్లను పుర్తిగా లాగి విసిరేసాయి. ఏనుగుల సంచారంతో సమీపంలో ఉన్న పంట పొలాలు ధ్వంసమయ్యాయి. దీంతో రైతులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాగా పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల గుంపు సంచారం కొనసాగుతోంది. పెద్దబండపల్లి సమీపంలో ఇటీవల రైతు యాకోబుపై దాడి చేసి చంపిన గజరాజులు పరిసర ప్రాంతాల్లోనే సంచరిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో నుంచి జనారణ్యంలోకి వెళ్లి తిరుగుతున్నాయి. స్థానిక పొలాలను ధ్వంసం చేయడమే కాకుండా గ్రామాలకు వెళ్లే రోడ్డుపై హల్ చల్ చేస్తున్నాయి. రహదారిపై గుంపులుగుంపులుగా నిలుస్తున్నాయి. ఎంత హారన్ కొట్టినప్పటికీ కదలడంలేదు. రోడ్డుపైనే తిష్టవేశాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఘటనలో రోడ్డుపై 3 గంటలకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రి సమయం కావడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గజరాజులను త్వరగా బంధించి అటవీ ప్రాంతంలో వదలివేయాలని కోరుతున్నారు. మరోవైపు చుట్టు ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏనుగులు ఎప్పుడు ఏం చేస్తాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్రంలోని జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల దాడులను అరికట్టేందుకు త్వరలో కుంకీ ఏనుగులతో రక్షణ చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ అజయ్‌కుమార్ నాయక్, తిరుపతి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం తెలిపారు. పలమనేరు కౌండిన్య అటవీ ప్రాంతం నుంచి రెండేళ్ల క్రితం పులిచెర్ల మండలంలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో ఏనుగులు దాడులు చేస్తున్న తీరు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఏనుగుల గుంపు సంచరించే అటవీ ప్రాంతాలను మ్యాప్‌లో పరిశీలించారు. ఏనుగుల గుంపు జనారణ్యంలోకి వస్తుండడంతో జరుగుతున్న నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గజదాడులను కుంకీ ఏనుగుల సాయంతో అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ఏనుగుల గుంపును కౌండిన్య అటవీ ప్రాంతం వైపు తీసుకెళ్లేందుకు కుంకీ ఏనుగులను తీసుకొస్తామని తెలిపారు.

# ఏపిని అభివృద్ధి సూచికగా మారుస్తున్న సిఎం : బోళ్ళ



**రాజోలు, నవంబరు 3 (నినాదం న్యూస్):**
జగన్ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో ఏపీని విధ్వంసానికి, దోపిడీకి మారుపేరుగా మారిస్తే.. నేడు సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధికి సూచికగా మారుస్తున్నారని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి,పెద్దపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ అన్నారు. ఆదివారం రాజోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించటంతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులకు మహర్దశ పట్టనుందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేల చొప్పున పెన్షన్ ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పన ద్వారా జీవన ప్రమాణాలు పెంపొందించేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. గత పాలనలో రహదారుల నిర్వహణను జగన్ పట్టించుకోలేదని, 'కనీసం ఒక కొత్త రోడ్డు అయినా వేశారా? ఒక్క రోడ్డుకు గుంతలు పూడ్చారా..' అని జీవీ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు సీఎం చంద్రబాబు రూ.826 కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. 2014-2019లో చంద్రబాబు పాలనలో రూ.12 వేల కోట్లతో రోడ్ల నిర్మాణాలు జరిగితే.. వైకాపా హయాంలో గుత్తేదారులకు జగన్ బిల్లులు కూడా చెల్లించలేదని ఏద్దేవా చేశారు. అప్పులున్నా ఏపీలో అభివృద్ధి పనులు ఆగడంలేదన్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వాగులు, కుంటలు, స్మశాన స్థలాల్లో జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి, కనీసం ఒక్క కాలనీ కూడా పూర్తి చేయలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.4,500 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు కృషి చేస్తున్నారని చెప్పారు.

# చంద్రబాబు.. ప్రజా ముఖ్యమంత్రి

**కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, నవంబరు 3 (నినాదం న్యూస్):**
టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజా ముఖ్యమంత్రి అని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన చాలా నిరాడంబరంగా జరిగిందని ఆయన తెలిపారు. అదే గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాల పర్యటన సందర్భంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. ఆయన పర్యటన విజయవంతమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదివారం శ్రీకాకుళంలో స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన దిగ్విజయం అయిందన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని తెలిపారు. అందుకే తెలుగుదేశం పార్టీకి ప్రజలు అఖండ విజయాన్ని అందించారని చెప్పారు. ఒక ముఖ్యమంత్రి.. జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించటం గత చరిత్రలో ఎప్పుడు, ఎక్కడా లేదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా సమస్యలపై సీఎం చంద్రబాబు చాలా సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ జిల్లాలో గత ఐదేళ్లలో నీటి పారుదల వ్యవస్థను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందంటూ కేంద్రమంత్రి మండిపడ్డారు. జిల్లాలోని వంశధార పేజ్-2 ద్వారా 90 టీఎంసీ నీటిని అందుబాటులోకి తేవటానికి చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని నదులను అనుసంధానం చేయటానికి గతంలోనే ఓ ప్రయత్నం చేశామన్నారు. అయితే నదులు అనుసంధాన ప్రాజెక్ట్‌లో భాగంగా అసంపూర్తిగా ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో ఆదేశించారని ఆయన తెలిపారు. ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ కొత్త డిపిఆర్ తీసుకుని వాటి పనులు చేపట్టడానికి సీఎం అంగీకరించారన్నారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వలసలు నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందుకోసం మూలపేట పోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. ఇక మూలపేట పోర్టుకు అనుసంధానంగా పారిశ్రామికాభివృద్ధి సైతం చేపట్టాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. అందుకోసం మూలపేట సమీపంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన అరసవెల్లి అభివృద్ధికి సైతం చర్యలు చేపడతామని ఆయన ప్రకటించారు. గ్లోబల్ స్టాండర్డ్స్ స్థాయిలో ఈ దేవాలయం అభివృద్ధి పరుస్తామని చెప్పారు. ఈ ఆలయాభివృద్ధిని కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీమ్‌లో భాగంగా చేపడతామని వివరించారు. ఇక జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు సైతం తీసుకుంటామని ఆయన జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లాలో విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్స్ ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను సైతం జిల్లాకు ఆహ్వానిస్తున్నట్లు కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతోపాటు సార్వత్రిక ఎన్నికలు ఒకే సారి జరిగాయి. ఈ ఎన్నికల్లో తమ పార్టీని అధికారంలోకి వస్తే.. ఉచిత సిలిండర్‌తోపాటు మరో ఐదు పథకాలు అమలు చేస్తామంటూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ మ్యానిఫెస్టోలో 'సూపర్ సిక్స్' పేరిట ఈ పథకాలను ఆ పార్టీ పొందు పరిచింది. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. దీంతో దీపావళి సందర్భంగా సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని శుక్రవారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో లబ్దిదారులకు సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్దిదారుడి నివాసంలో సీఎం చంద్రబాబు టీ పెట్టారు. అనంతరం ఈ టీని అందరు తాగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడితోపాటు కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం కావడం పట్ల.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం పైవిధంగా స్పందించారు.

# చిత్రకారుడు జింకా రామారావు ఇకలేరు



**సత్తెనపల్లి, నవంబరు 3 (నినాదం న్యూస్):**
ప్రముఖ చిత్రకారుడు, సీనియర్ జర్నలిస్టు, సత్తెనపల్లి వాసి జింక రామారావు (76) శుక్రవారం సాయంత్రం మరణించారు. రామారావు గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించగా ఆయన భౌతికకాయాన్ని పలువురు పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఫోన్ ద్వారా రామారావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. రామారావు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా భార్య ఐదేళ్ల క్రితం మృతి చెందారు. రామారావుకు చిన్ననాటి నుండి బొమ్మలు వేయడం పట్ల ఆసక్తి చూపడంతో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల నుండి మరింత ప్రోత్సాహం లభించింది. దీంతో బొమ్మలు వేయడంలో మరింత ఆసక్తి పెంచిన రామారావు అర్థవంతమైన చిత్రాలు వేయడంతోపాటు వాటిని ప్రదర్శనకు ఉంచేవారు. సత్తెనపల్లిలో రమణా స్టూడియో పేరుతో ఒక స్టూడియోను నిర్వహిస్తూ ఫొటోగ్రాఫర్‌గా, చిత్రకారునిగా స్థిరపడ్డారు. మూడు దశాబ్దాలు పత్రికా విలేకరిగా పని చేశారు. ఆయన వేసిన రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి పుస్తకంలోని పద్యాలకు అనుగుణంగా ఆయన వేసిన చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. ప్రముఖ సంస్థల నుండి సత్కారాలు, అవార్డులు అందుకున్నారు. అభ్యుదయ కళాపరిషత్ వారి నుండి 'చిత్రకళా ప్రవీణ్' అవార్డు, 2017లో అమరావతి రాజధాని ప్రకటించిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి సన్మానం, సినీ నటులు బ్రహ్మానందం నుండి సన్మానం, 2017లో టాటా పవర్ వారి నుండి న్యూఢిల్లీలో సన్మానం, 2019లో న్యూఢిల్లీలో మీడియా 24/7 వారి నుండి 'భారత సమాజరత్న' అవార్డులు పొందారు.

**పలువురి సంతాపం**

రామారావు భౌతికకాయాన్ని శనివారం పలువురు సందర్శించి నివాళు లర్పించారు. వీరిలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య ,పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు కట్టా శివదుర్గారావు, అనుముల వీరబ్రహ్మం, సీనియర్ ఫొటోగ్రాఫర్ గంగారపు వెంకట రావు, వైసిపి నాయకులు చలంచర్ల సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు. ఆయన మృతికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ సంతాపాన్ని తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో పద్మశ్రీ డాక్టర్ కన్నెగంటి బ్రహ్మానందం, సత్తెనపల్లి న్యూస్ పత్రిక ఎడిటర్ మారూరి పుల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నందా సాంబశివరావు, గంగారపు వెంకట్రావు, బిట్రా వేదాద్రి, టిపి కల్యాణరావు, ఉల్లం శేషగిరిరావు, ఎం.లింగారెడ్డి, జి.రంగా రావు, డాక్టర్ పరశురామయ్య, డాక్టర్ జి.విజయసారథి, డాక్టర్ కిరణ్ కుమార్, సిహెచ్ పెంచలరెడ్డి, పివి మురళి కిషోర్, జి.వేణుగోపాల్, జి.అమర్‌నాథ్ ఉన్నారు.

# బోల్తా పడిన గ్యాస్ లారీ

**- తప్పిన పెను ప్రమాదం**

**వేంపల్లె, నవంబరు 3 (నినాదం న్యూస్):**
వేంపల్లె సమీపంలోని ఎస్ఎన్ ఆర్ కళ్యాణ మండపం వద్ద గ్యాస్ లారీ బోల్తా పడింది. అయితే గ్యాస్ లోడ్‌తో ఉన్న లారీ బోల్తా పడినప్పటికి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని అప్రాంతంలోని పలువురు అన్నారు. ఆదివారం తెల్లవారుజామున అనంతపురం నుంచి లక్కిరెడ్డిపల్లెకి హెచ్ పి గ్యాస్ లారీ బయలు దేరింది. వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో ఉన్న ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం వద్ద రాగానే ఒక్కసారిగా డివైడర్ కు ఢీకొని బోల్తా పడింది. డ్రైవర్ కు చిన్న గాయాలు తప్ప ఎలాంటి ప్రమాదం జరగలేదు. గ్యాస్ లారీ బోల్తా పడడంతో విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గ్యాస్ లీక్ అయి ఉంటే చాలా ప్రమాదం జరిగి ఉండేదని అప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నిద్రమత్తు కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాంత ప్రజలు చర్చించుకోవడం జరిగింది. తెల్లవారుజామున సమయంలో బోల్తా పడడంతో వెనుక వైపు ఎలాంటి వాహనాలు రాక పోవడం చాలా ప్రమాదం దక్కిందని అంటున్నారు. బోల్తా పడిన లారీలో నుండి భర్తీ గ్యాస్ సిలిండర్లును చాకచక్యంగా తొలగించడం జరిగింది.

# కనిగిరిలో ఆక్రమణల తొలగింపు



**కనిగిరి, నవంబరు 3 (నినాదం న్యూస్):**
కనిగిరి పట్టణంలోని బొడ్డుచావిడి వద్ద ఆక్రమణల తొలగింపు శనివారం కొంతమేర ఉద్రిక్తతకు దారితీసింది. బొడ్డు చావడి నుంచి నాజ్ సెంటర్, రామాలయం వీధి, దొరువు బజారు వరకు ప్రధాన రహదారి ఇరువైపులా సైడ్ కాలువల మీద ఉన్న నిర్మాణాలను మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. తొలుత ఇళ్ల యజమానులకు ఆక్రమణల తొలగింపుపై సచివాలయ సర్వేయర్లు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వలేదని మున్సిపాలిటీ అధికారుల వద్ద వాపోయారు. ఆక్రమణల తొలగింపునకు మరికొంత సమయం ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ స్వర్ణ కుమార్, ఎస్ఐ శ్రీరాంతో ఇళ్ల యజమానులు, వ్యాపారులు కోరారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ అధికారులు సైడ్ కాలువల మీద ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని, మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో మార్కింగ్ ఇస్తామని అప్పుడు ఇలా యజమానులు స్వచ్ఛందంగా ఆక్రమణల్లో తొలగించుకోవాలని తెలిపారు. దీంతో పోలీసుల ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని పిలుపునిచ్చారు.

# జామే మజీద్ సదర్ షేక్ నాయబ్ రసూల్‌కు సన్మానం

**- ముస్లిం సమాజం గర్వపడేవిధంగా పనులు చేయాలి**

**- పొంగులేటి, మువ్వా, రఘురాం రెడ్డి**



**సత్తుపల్లి, నవంబర్ 3 (నినాదం న్యూస్)**
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇటీవల సత్తుపల్లి జామే మజీద్ అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ షేక్ నాయబ్ రసూల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు అభినందనలు తెలుపుతూ ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముస్లిం సమాజం గర్వపడే విధంగా పనులు చేయాలని, అదే విధంగా ముస్లింల సమస్యలు ఏమన్నా ఉంటే వాటిని పరిష్కరించడానికి తాము, కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి గ్రాండ్, షేక్ రఫీ మోనార్క్ మాజీ మజీద్ సదర్, యూసుఫ్ మాజిద్, షఫీ , భాష వలి, ఆనాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు దోమ తెరలు పంపిణీ

**- ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అమూల్యమైనవి**

**- గుండాల సీఐ రవీందర్**




**ఆళ్లపల్లి నవంబర్ 3 నినాదం న్యూస్**
లాభాపేక్ష లేకుండా సమాజంలోని పేదలకు సేవ చేద్దాంమని గుండాల సీఐ రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్'సభ్యులు,కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల పరిధిలోని అడవిరామరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామస్తులతో పాటు వలస ఆదివాసీలకు చెందిన సుమారు 50 కుటుంబాలకు దోమ తెరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత రోజుల్లో ఆపదలో ఉన్న పేదలకు ఆసరాగ నిలబడే వ్యక్తులు అవసరమని అన్నారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా దోమ తెరలను విధిగా వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యం ఉండడమే నేటి రోజుల్లో చాలా ముఖ్యమన్నారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. సేవా కార్యక్రమాలను ఈ మండలంలో కూడా విస్తృతంగా చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షేక్ వసీం అక్రం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు జారీ తర్వాతే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలును ఎంపిక చేయాలి

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్**

**భీమదేవరపల్లి నవంబర్ 3 (నినాదం న్యూస్)**




ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ రేషన్ కార్డులు జారీ చేసిన తర్వాతనే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆదివారం నాడు ఓ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చాలా కాలంగా కొత్త రేషన్ కార్డులను ఇవ్వకుండా నిలిపి వేసిందని, వాపోయారు. ఈనెల 6 నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారని లబ్ధిదారుల ఎంపికలో రేషన్ కార్డ్ ప్రామాణికం కాదని తెలిపిన క్షేత్రస్థాయిలో నిరుపేదలకు ఇబ్బందులు తప్పవని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు లేదా డిజిటల్ కార్డులు అందించిన తర్వాతే లబ్ధిదారుల ఎంపిక చేపడితే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

# కారేపల్లిలో అయ్యప్ప మండల దీక్ష ప్రారంభం



**కారేపల్లి నవంబర్ 3 నినాదం న్యూస్**
హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల దీక్ష దారణ కారేపల్లిలో ఆదివారం ప్రారంభమైంది. స్థానిక గంగమ్మ తల్లి ఆలయ సమీపంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ సంస్థ నిర్మించిన కమ్యూనిటీ హాల్లో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేశారు. పూజారి నాగసాయి శర్మ గణపతి దేవుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలకు ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాలాదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాలిక సారయ్య, కేతుమల్ల శ్రీనివాస్, సంగు సాయి, తాటికాయల శ్రీను, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మణుగూరులో ఘోర విషాదం

- విద్యుత్ షాక్‌తో ఇద్దరు సెక్యూరిటీ గార్డులు మృతి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు







**మణుగూరు నవంబర్ 3 (నినాదం న్యూస్) :**
ఒక్క క్షణం నిర్లక్ష్యం 2 నిండు ప్రాణాలను బలి తీసుకున్న ఘోర విషాద సంఘటన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గ్రేస్ మిషనరీ స్కూల్ ఆవరణంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటన సంబంధించిన స్థానికులు బాధిత కుటుంబాలు తెలిపిన వివరాలు ప్రకారం... మణుగూరు పట్టణంలో ఉన్న క్రిస్టియన్ గ్రేస్ మిషనరీ స్కూల్లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న ఉపేందర్(35) రత్నం(42) వారి రోజు వారి విధుల్లో భాగంగా ఆదివారం కావడంతో పిల్లల అంత గదుల్లో నిద్రిస్తుండగా, గేటు ముందు ఉన్న ఇనుప జెండాలను బయటకు తీసే క్రమంలో ఇద్దరు గార్డులు ఒకేసారి ప్రయత్నించడం జరిగింది. ఇనుప జెండా సుమారు 15 అడుగులు పొడవునా ఉండటంతో జెండాపై భాగంలో ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌కి ఈ జెండా ఒరిగి తగిలింది. ఈ క్రమంలో ఒక్కసారి విద్యుత్ శాఖకు గురైన ఇద్దరు సెక్యూరిటీ గార్డులు క్షణాల్లో మంటల్లో ఖాళీ బూడిద అయిపోయారు. పరిస్థితిని గమనించిన స్కూల్లో మిగతా సిబ్బంది పరుగు పరుగున వచ్చి ప్రయత్నం చేసే క్రమంలో అప్పటికే మంటల్లో కాలి బూడిదయ్యారు. జెండా దిమ్మెను బయటకు తీసే క్రమంలో పైన ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను చూడకపోవడమే ప్రమాదం సంభవించినట్లు పోలీసులు రెవెన్యూ పలు రాజకీయ పార్టీలు నిర్ధారణకు వచ్చారు. మృతి చెందిన సెక్యూరిటీ గార్డులు భార్యలు ఇదే స్కూల్లో కాంట్రాక్టర్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. జరిగిన ప్రమాదాన్ని స్కూలు ఆవరణంలో ఉన్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కల్లారా చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యానికి ప్రమాదానికి కారుకులెవరనే విషయం అంతుపడకపోవడం తో పలు రాజకీయ పార్టీ నాయకులు స్పందిస్తూ, బాధిత కుటుంబాలను గ్రేస్ మిషన్ స్కూల్ యాజమాన్యం పూర్తి స్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వ తరఫున ఆదుకొని సహాయ సహకారాలు కూడా అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను పరామర్శించి వాళ్ళని ఓదార్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన విషాదంతాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన సానుభూతిని సంతాపాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని వారికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మణుగూరు పోలీసులు డిఎస్పి రవీంద్రారెడ్డి సీఐ సతీష్ కుమార్ ఎస్సై మేడాప్రసాద్ చేరుకొని వివరాలను సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పూర్తిస్థాయిలో దర్యాప్తు ప్రారంభించినట్లు డిఎస్పి రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు.



# అన్ని రకాల వృత్తులతోనే సమాజ మనుగడ

**- సత్తుపల్లిలో ఘనంగా సకల జన సమారాధన - అతిథులుగా ఎమ్మెల్యే రాగమయి, అనగానంద భారతి**



**సత్తుపల్లి, నవంబర్ 3 (నినాదం న్యూస్)**
అన్ని రకాల వృత్తులతోనే సమాజ మనుగడ సాధ్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. హిందూ భక్త ధార్మిక మండలి, శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సత్తుపల్లి శివారులో గల ప్రసన్న గణపతి క్షేత్రంలో సకలజన సమారాధన, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కామాయ పాలెం దత్త సాయి ఆశ్రమం పీఠాధిపతి బ్రహ్మశ్రీ అనగానంద స్వామీజీ ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సమాజంలో కులం అనే అడ్డుగోడలు తొలగాలని సూచించారు. సత్తుపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా సకల జన సమారాధన నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. కులము కంటే గుణము గొప్పదని ప్రతి ఒక్కరూ గమనించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రజలంతా సంఘటితమైనప్పుడే సనాతన ధర్మానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. మన ప్రకృతిని, పర్యావరణాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సత్తుపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా చక్కటి సహకార స్ఫూర్తితో స్నేహాన్ని, సమైక్యతను పెంచే విధంగా సకల జన సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎక్కువ, తక్కువ అనే బేధం లేకుండా కలసి జీవించినప్పుడే సమాజంలో సుఖశాంతులు ఏర్పడతాయన్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో కులం నిర్వహించవలసిన పాత్ర అనే అంశంపై అనగానంద స్వామీజీ ప్రవచనం చేశారు. ప్రతి సంవత్సరం పరమ శివునికి అత్యంత ఇష్టమైన కార్తీక మాసంలో సత్తుపల్లిలో సకల కులాలను ఈ విధంగా ఏకతాటి పైకి తీసుకురావడం, వారిలో సమైక్యతను, చైతన్యాన్ని నింపడం పట్ల నిర్వాహకులను అభినందించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందిస్తాం


**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**






**కారేపల్లి నవంబర్ 3 నినాదం న్యూస్:**
ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందిస్తాం అని, బిఆర్ఎస్ పార్టీ గతంలో తెలంగాణ రైతును రుణమాఫీ పేరుతో అప్పుల ఊబిలో దింపిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన విశ్వనాధపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా సోసైటీ చెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.లక్ష రుణమాఫీపై కేసీఆర్ మాయ మాటలు చెప్పిందని, రూ.లక్ష ఒకేసారి మాఫీ చేసి ఉంటే బ్యాంకులో రైతు ఖాతాలు యాక్టివేషనై లబ్ధిపొందేవారన్నారు. దఫాల వారిగా రైతులకు మాఫీ అంటూ వడ్డీలకు వడ్డీలు పడి మొండి బకాయిలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో పాటు ప్రభుత్వంపై రూ.7వేల కోట్లు పెట్టిందని దానిని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలు చేస్తుందన్నారు. ఉచిత బస్, ఉచిత విద్యుత్, గ్యాస్‌కు రూ.500, రైతు పండిరచిన ధాన్యంకు రూ.500 బోనస్, రూణమాఫీ ఇప్పటికే అమలు చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగు అందిస్తానని సీతారామ ప్రాజెక్టుకు రూ.8వేల కోట్లు ఖర్చు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని పడువపెట్టి చుక్కనీరు అందించలేదన్నారు. వృద్ధగా ఉన్న జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం సద్వినియోగం చేసి నీటి వైరా చెరువు నీరు రప్పించిందన్నారు. సింగరేణి మండలానికి సాగు నీరు అందించటానికి అన్ని వనరులను వినియోగిస్తానని, సీతారామ ప్రాజెక్టు బుగ్గవాగును వినియోగించుకోని సాగునీరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. డిస్టిబ్యూటర్ ద్వారా జూలూరుపాడు పాపకోల్లు, ప్రాంతంలో టన్నెల్ ఏర్పాటు చేసి నీటిని సింగరేణి మండలానికి వచ్చే ఏర్పాటు ప్రారంభమైందన్నారు. స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు, ఎంపీడీవో సురేందర్, తహసీల్ధార్ సంపత్‌కుమార్, ఏవో అశోక్‌కుమార్, సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి, తలారి చంద్రప్రకాష్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, నర్సింగ్ శ్రీనివాసరావు, అలోత్ ఈశ్వరినందరాజ్, బానోత్ దేవ్లా, గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, దారావత్ భద్రునాయక్, సొందు, బోడా సెత్రాం, ఎండీ.యాకూబ్, వాంకుడోత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యతండాలో ధరావత్ చిన్నానాయక్ విగ్రహావిష్కరణ




**కారేపల్లి నవంబర్ 3 నినాదం న్యూస్**
కారేపల్లి మండలం సూర్యతండా సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత ధారావత్ చిన్నానాయక్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా రైల్వే సబ్ కాంట్రాక్టర్‌గా పని చేసిన ధారావత్ చిన్నానాయక్ ఈ ప్రాంతానికి చెందిన అనేక మందికి ఉపాధీ మార్గాన్ని చూపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాన్‌నాయక్ మాట్లాడుతూ చిన్నానాయక్ చేసిన సేవలను కొనియాడారు. మానవత్వం మూర్తిభవించిన వ్యక్తిగా అనేక సేవా, ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారన్నారు. భార్య ధారావత్ ఈరిని సర్పంచ్‌గా చేసి గ్రామాన్ని ఏకతాటిగా అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, మాజీ జెడ్పిటిసి బానోతు దేవ్లానాయక్, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి రాందాస్, నాయకులు బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), గుగులోత్ భీముడు, అడ్డగోడ ఐలయ్య, చందవత్ వినోద్, మర్సకట్ల రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలితమే హక్కులు

**- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు ఆవుల అశోక్**




**కారేపల్లి నవంబర్ 3 నినాదం న్యూస్:**
అమరులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితమే నేడు అనుభవిస్తున్న హక్కులని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. అమరవీరుల సంస్మరణ సభల నిర్వాహణలో భాగంగా మాస్ లైన్ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం మాధారంలో అమరులు బిక్కుమియా, తుమ్మలపల్లి హనుమంతరావుల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆవుల అశోక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలను నెరిపారన్నారు. పోరాటాల ఫలితంగా అభివృద్ధి సాధించుకున్నారని తెలిపారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. అంతకు ముందు అమరుల స్తూపం వద్ద మాస్ లైన్ సీనియర్ నాయకులు పులకాని సత్తిరెడ్డి పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గుగులోత్ తేజ నాయక్, సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, ఎన్వీ రాకేష్. వేములపల్లి వీరన్న, కోయిల శ్రీనివాసరావు, చీమల నారాయణ, ముక్తి ప్రభాకర్, రామారావు, కోయిల ఉమామహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కారేపల్లి నవంబర్ 3 నినాదం న్యూస్:**
కారేపల్లి మండలంలో సోసైటీ, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం అధికారులు ప్రారంభించారు. సీతారాంపురం, ఎర్రబోడులో ఏర్పాటు చేసిన కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కే.నవీన్‌బాబు, తహసీల్ధార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్‌లు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోని ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌ను పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి బొల్లు హన్మంతరావు, దమ్మాలపాటి నాగేశ్వర రావు, సాంబశివరావు, సురేష్, పాష, ఐకేపీ సీసీలు సొందు, గౌసియా, అనిల్, చ్కెతన్య, ఏఈవో లు నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 12న అభినందన సభ



**భీమదేవరపల్లి నవంబర్ 3 (నినాదం న్యూస్):**
నవంబర్ 12న దళిత నాయకుడు, దళిత నటులకు జరిగే అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో తెలిపారు. సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా పదవీ స్వీకరించిన హుస్నాబాద్ దళిత నాయకులు కేడం లింగమూర్తి, ఈమధ్య విడుదలైన పొట్టేల్ సినిమాలో నటించిన నటులు, కనకం వెంకట్, ఇతర నటులకు అభినందన సభ నవంబర్ 12న హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామని విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, ఎర్ర కార్తీక్, చిట్యాల కిరణ్, స్వామి వనిష్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవా సమితి వార్షికోత్సవానికి రావాలని సినీ నటి కవితకు ఆహ్వానం

**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (నినాదం న్యూస్)**



సినీ నటి కవితను డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఆదివారం కలిసి సన్మానించారు. రవీంద్రభారతిలో జరగబోయే శ్రీ వాసవి సేవా సమితి తొమ్మిదవ వార్షికోత్స వానికి ఆహ్వానించారు. కవిత మాట్లాడుతూ పూరి సురేష్ శెట్టి చాలా సంవత్సరంల నుంచి పరిచయం ఉన్నారని, వారు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వారు చేస్తున్న సేవలను గుర్తించి తనకు షూటింగ్ ఉన్నప్పటికీ వారి మీద ప్రేమ అభిమానంతో కార్యక్రమానికి హాజరవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరహరి ఆనంద్ ఉమేష్ పాల్గొన్నారు.

## దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు



**మంగపేట, నవంబర్ 03 (నినాదం న్యూస్):**
దళారులకు తమ ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోరాదని మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ రైతులకు సూచించారు. ఆదివారం ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో మంగపేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ తోట తోట రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడు రకం వడ్ల కు 2320, సీ గ్రేడు రకం వడ్లకు 2300 రూపాయల మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వంచే జారీ చేయబడిన నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యంను అమ్మకుని, ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, సీఈఓ ఎస్.జగన్నాధం, సొసైటీ డైరక్టర్లు సిద్దంశెట్టి లక్ష్మణరావు, నర్రా శ్రీధర్, సొసైటీ సిబ్బంది పూజారి రమేష్, సెంటర్ ఇంచార్జ్ వీరగాని సాయిరాం, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు సంగిశెట్టి గోపాల్‌కు పరామర్శ



**కోదాడ,నవంబర్ 3(నినాదం న్యూస్):**
కోదాడ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. కాగా విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి గోపాల్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి వైద్యులకు గోపాల్ కు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అధైర్య పడవద్దని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మోతె మండల నాయకుడు వెంకటేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, ఎం.డీ.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, సురేష్ జానీ, గొర్రె రాజేష్, చలిగంటి వెంకట్, షేక్ మీరా, సంగిశెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి), నవంబర్ 3(నినాదం న్యూస్):**
తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు.అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి భక్త బృందం దాతలుగా 18 రోజులపాటు చేయదలచిన అన్నదానంలో భాగంగా 3 వ రోజు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య , ఎర్ర సాని రవి, జెగిని ప్రసాద్, గాదం శ్రీను, జంగా శ్రీను, గాదం లింగయ్య, కక్కిరేణి రామారావు, 400 మంది అయ్యప్ప కక్కిరేణి రామారావు 400 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## బస్ ఆన్ కాంట్రాక్ట్ చార్జీల తగ్గింపు

**చింతపల్లి, నవంబరు 3(నినాదం న్యూస్):**



అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్లు దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు.దేవరకొండ డిపో కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ పల్లె వెలుగు బస్సు కిలో మీటరు కు ?11రూపాయలు, ఎక్స్ప్రెస్ బస్సు ?7 రూపాయలు, డీలక్స్ బస్సు ? 8 రూపాలయలు,సూపర్ లగ్జరీ బస్సు ?6 రూపాయల వరకు తగ్గించినట్లు తెలిపారు. శబరిమలకు, శుభ ముహూర్తాలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని క్షేమంగా గమ్యాలకు చేరుకోవాలని. ఆయన సూచించారు. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతి సోమ వారం ఒకేరోజు పంచారామ దర్శనాల కోసం ప్రతి ఆదివారం రాత్రి దేవరకొండ డిపో నుంచి ఏర్పాటుచేసిన ప్రత్యేక డీలక్స్ బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరిప్రదక్షిణ కోసం ఈ నెల 13 న సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి 14తేదిన కాణిపాక దర్శనం , వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని, 15వతేదిన అరుణాచల గిరిప్రదక్షిణ దర్శనం పూర్తి చేసుకుని 16 న ఉదయం దేవరకొండ డిపో కు చేరుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.టికెట్టు ఛార్జి, ఇతర వివరాల కోసం 7382833031, 9666599 890,8790155040, 984884 7419, 9959787725 మొబైల్ ఫోన్ నంబర్ల కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ పగడాల సైదులు,తదితరులు ఉన్నారు.

## కుల గణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి



**చౌటుప్పల్ నవంబర్ 3(నినాదం న్యూస్ ):**
కులగనన ఏర్పాటు చేసి బీసీలకు పెద్దపీట వేయాలని ఈ సందర్భంగా తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ తెలిపారు. బీసీల రాజకీయవాట 42% వచ్చే పంచాయతీ ఎన్నికలలో అమలు చేయాలని కోరారు. ఇప్పటివరకు అనగదొక్కబడిన బీసీలు ఇంకా అలానే ఉంటే ఉవ్వెత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. కాలయాపన చేస్తూ బీసీలను చిన్న చూపు చూడడం సరికాదని వాపోయారు. బీసీలను రాజకీయాలలో ముందడుగు ఉండేలాకాకుండా మెల్లిమెల్లిగా దిగజార్చడం సరికాదని ఇలాంటి పరిణామాలు జరిగినట్టయితే ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దొంగలు దొంగలు కలిసి కార్మికుల పైసలు పంచుకున్నారు

### -బిల్ట్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికుల ఆందోళన



**మంగపేట, నవంబర్ 03 (నినాదం న్యూస్):**
బిల్ట్ యాజమాన్యం, కార్మిక జేఏసీ నాయకులు కలిసి కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన జీతాలను దొంగతనంగా పంచుకున్నారని నష్టపోయిన కార్మికులు ఆరోపించారు. మూత పడిన బిల్ట్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు ఆదివారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ జేఏసీ నాయకులకు కార్మికుల, కార్మిక కుటుంబాల సంక్షేమంపై ప్రేమ ఉంటే ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఏసీ నాయకులు ప్రతీ కార్మికుడి వద్ద నెలకు 500 రూపాయలు చొప్పున ప్రతీ ఒక్కరి నుండి మూడు వేల రూపాయల వరకు వసూలు చేశారని అన్నారు. జేఏసీ నాయకులు ఇప్పటి వరకు ఆ డబ్బుల లెక్కలు కార్మికులకు చెప్పలేదని విమర్శించారు. పైగా కోర్టు ద్వారా పోతున్నామని చెప్పి కార్మికులను మోసం చేశారని కార్మికులందరికీ ఈ సంగతి తెలుసని అన్నారు. కార్మికుల డబ్బులు వాడుకోవడానికి దొంగతనంగా బ్యాంకు నుండి తీసుకోవడానికి చేతులు వచ్చినాయి కాని కార్మికులకు రావాల్సిన డబ్బులు ఇప్పించడానికి జేఏసీ నాయకులు చేత కాలేదని ఆరోపించారు. సొసైటీ డబ్బులు అడగడానికి ముందుకు రారని, రాజకీయ నాయకులు కార్మికుల కోసం ఇచ్చిన డబ్బులను కూడా కార్మికులకు ఇవ్వకుండా వాడుకున్న నీచులు జేఏసీ నాయకులని ఆరోపించారు. నీతి నిజాయతీ అంటూ జేఏసీ నాయకులు చెప్పకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, అలా చెప్పుకోవడానికి జేఏసీ నాయకులకు సిగ్గు ఉండాలని విమర్శించారు. కార్మికులు, కార్మిక కుటుంబాలు తినడానికి లేక పస్తులు ఉంటుంటే ఎందరో మంచి మనసుతో ఇచ్చిన డబ్బులను కూడా జేఏసీ నాయకులు తిని రోడ్లు పట్టుకు తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. 2014 నుండి ఇప్పటి వరకు కార్మికుల నుండి వసూలు చెప్పిన డబ్బులకు లెక్కలు చెప్పలేదు కానీ 2015 వరకు మాత్రమే జీతాలు ఇప్పించామని చెప్పడానికి జేఏసీ నాయకులకు సిగ్గు ఉండాలని అన్నారు. 2020 జనవరి 17 వరకు రావాల్సిన కార్మికులకు రావాల్సిన జీతాలు, గ్రాడ్యుటీ తదితర బకాయిలు యాజమాన్యం ఇవ్వక పోతే జేఏసీ నాయకులు యాజ్యాజమాన్యంను ఎందుకు అడగడం లేదో జేఏసీ నాయకులు కార్మికులలోకి వచ్చి సమాధానం చెప్పాలని డమాండ్ చేశారు. ఫిన్ క్విస్ట్ సంస్థ దగ్గర ఒప్పందం చేశారని జేఏసీ నాయకులు అంటున్నారని, ఎంత చేశారని ప్రశ్నించారు. జనగామ జిల్లా రఘునాథ పల్లి దగ్గర ఉన్న బిల్ట్ కు సంబందించిన భూమి జేఏసీ నాయకులకు కనపడడం లేదా అని, బీఆర్ఎస్ మంత్రుల సహాయంతో ఒక్క రోజులో తహశీల్దార్ ను, కలెక్టర్ ను ఎందుకు మార్చారని ప్రశ్నించారు. రాజకీయ బలంతో జేఏసీ నాయకులు కార్మికులను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను మోసం చేయడానికి జేఏసీ నాయకులకు ఇంకా ఎంత సమయం కావాలని ప్రశ్నించారు. 2023 రిటైర్మెంట్ కార్మికులు కోర్టుకు వెళితే వాళ్ళను చూసి హేళన చేసిన మీరు వారి ఒప్పందంపై సంతకాలు ఎలా చేశారని ప్రశ్నించారు. జేఏసీ నాయకులు వడ్లూరి రామచందర్, వింజమూరి శ్రీ రామచంద్రమూర్తి ( రవి ) ఎన్సిఎల్టీ కోర్టు మోసం చేసిందని పేపర్ స్టేట్ మెంట్ ఇచ్చారని, కాని 12 మంది జేఏసీ నాయకులు కార్మికులకు అన్యాయం చేశారని అన్నారు. కార్మికులను జేఏసీ నాయకులు మోసం చేశారా లేక యాజమాన్యం మోసం చేసిందా, కోర్టు మోసం చేసిందా అని జేఏసీ నాయకులు సమాదానం చెప్పాలని నిలదీశారు. ఎన్సిఎల్టీ కోర్టు నుండి కేసు ఎందుకు ఉపసంహరించుకున్నారని జేఏసీ నాయకులను అడిగితే 15 లక్షలు అవసరమని కార్మి కులు ఇవ్వలేదని అందుకే కేసు ఉపసంహరించుకున్నామని అన్నారని, కార్మికులు ఇవ్వకపోతే యూనియన్ ఆఫీసులు ఉన్నాయి కదా ? వాటిని అమ్మి కేసు నడిపించాల్సిందని, ఎవడబ్బ సొమ్మని యూనియన్ ఆఫీసులు కిరాయిలను జేఏసీ నాయకులు తింటున్నారని ప్రశ్నించారు. కార్మికులు ఇంత కష్టాల్లో ఉంటే అవి మీ సొంత ఆస్తి అయినట్టు అనుభవిస్తారా, సిగ్గు లేదా అని, ఇప్పటికైనా జేఏసీ నాయకులు కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ ఆఫీసులపై నిర్ణయం తీసుకోవాలని అన్నారు. యూనియన్ ఆఫీసులు జేఏసీ నాయకుల అయ్యలు సంపాదించిన ఆస్తులు కావని జేఏసీ నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికైనా జేఏసీ నాయకులు బిల్ట్ గేటు వద్దకు వచ్చి కార్మికులకు సమాదానం చెప్పాలని అన్నారు. బిల్ట్ లో దొంగతనంగా స్క్రాప్ అమ్ముకుని నాయకులు కోట్లు గడిస్తున్నారని, కార్మికులు మాత్రం తిండి లేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ట్ సామాన్లను ఎవరెవరు అమ్ముకుని డబ్బులు సంపాదించుకున్నారో తమ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు బయట పెడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా జేఏసీ నాయకులు ఒప్పుకుని కార్మికులకు సమాదానం చెప్పాలని, లేకుంటే కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడ యాదగిరి, గుల్లగట్టు విజయరావు, బత్తుల వెంకట నారాయణ, మిరియాల గోపాలరెడ్డి, రామారావు, తాటి వెంకటేశ్వర్ రావు, పంజాల శేఖర్, నాగిశెట్టి రాంబాబు, పల్లి భాస్కర్, పైలా జానకి రావు, లేజి లింగమ్మ, గేదెల వాసు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

**చింతపల్లి, నవంబరు 3(నినాదం న్యూస్) :**
బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డి అన్నారు. మండలంలోని గొడకొండ్ల, వి టి. నగర్ లలో ప్రభాస్ యోజన లోభాగంగా మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల ఆద్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజల్లో అనూహ్య స్పందన చూసి చాలా ఆనందంగా వుందని ఆయన చెప్పారు. దేశ ప్రధానిగా మోదీ ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, శత్రు దేశాలకు దేశం వైపు చూడాలంటేనే వణుకు పుడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు ,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు, కనిగిరి గోవర్ధన్,, సందుపట్ల రాజేష్, అడ్వకేట్ గుర్రం వెంకట రమణ, బి జె వై ఎం. మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, పోలగొని బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ప్రత్యేకమైన గుర్తింపు

- వంగవీటి రామారావుకు గ్రంథాలయ చైర్మన్ పదవి తగ్గడం అభినందనీయం
- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు



**కోదాడ,నవంబర్ 3(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. కోదాడ ప్రాంతానికి చెందిన వంగవీటి రామారావుకు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవి ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం గుడిబండలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థకు నూతన చైర్మన్గా నియామకమైన వంగవీటి రామారావు కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మాట్లాడుతూ... జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి రామారావు కృషి చేయాలని అన్నారు. కోదాడ అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కాపుగల్లు గ్రామంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి కొరకు కొంత మేర స్థలం ఇచ్చేందుకు సిద్ధపడ్డ ముత్తవరపు పాండురంగారావుని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావునుసన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపుపాండురంగారావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, క్రిబ్ కో నెంబర్ నంబూరి సూర్యం, చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి నల్లజాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలకు హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం

**వరంగల్ ప్రతినిధి నవంబర్ 03 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని హన్మకొండ జిల్లా మడికొండ లోని సత్యసాయి గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, సుజాత దంపతుల కూతురి వివాహ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ.ఈ సందర్భంగా నూతన దంపతులకు మంత్రి సురేఖ పట్టు వస్త్రాలు బహూకరించారు.మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలరాజు ఎన్నిక

**చౌటుప్పల్ నవంబర్ 3 (నినాదం న్యూస్ ):**



చౌటుప్పల్ మండలం,చిన్న కొండూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నికను ఆదివారం ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షులుగా బక్క కిషన్ ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలరాజు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి వారి సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి గ్రామ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మండల కమిటీకి, గ్రామ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా డొప్ప అంజయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు చింతపల్లి వెంకటరెడ్డి, బక్క శ్రీనాథ్, ఉప సర్పంచ్, తీగుళ్ల చంద్రయ్య, వార్డ్ మెంబర్లు గడ్డం సత్తి, దోర్నాల శ్రీనివాస్ , గండని నరసింహ, తీగుళ్ల శీను, బాలకృష్ణ, తిగులు నరసింహ ,మల్లేశం, స్వామి, అమీర్, గణేష్, సాయి ,శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గూడెంలో ఫ్రీ హెల్త్ క్యాంప్



**మహాముత్తారం, నవంబర్ 3 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం సింగారం అడవుల్లోని మద్దిమడుగు గ్రామంలోని గిరిజన గుత్తికోయలకు భూపాలపల్లి లోని సాయిరత్న మల్టీ స్పెషాలిటీ హస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పరీక్షలకు నిర్వహించి మందులు అందజేశారు. గొత్తికోయల చిన్న పిల్లలకు బట్టలు అందజేశారు. అటవీ ప్రాంతంలోని గిరిజన గొత్తికోయలకు ఉచిత వైద్య సేవలు అందించడంపై గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ స్నిగ్ధ సంస్కృతితో పాటు సిబ్బంది అరవింద్, హారిక, ఆలేఖ్య, కుమార స్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు చర్యలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ల తో కలసి భద్రకాళి బండ్, భద్రకాళి చెరువు, మాడవీధులను పరిశీలించిన మంత్రి పొంగులేటి



**వరంగల్ ప్రతినిధి నవంబర్ 03 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మహా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి ప్రావీణ్య లతో కలిసి వరంగల్ నగరం లోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణ పనులను, నిర్మిస్తున్న భద్రకాళి మాడ వీధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భద్రకాళి చెరువు, బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని,బొంది వాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియా లలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్ ను మంత్రి పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు.భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తు పూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమం, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మ డి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని,ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.వరంగల్ సమగ్రాభివృద్ధి చర్యల్లో భాగంగా భక్తుల అభిరుచికి అనుగుణంగా భద్రకాళి ఆలయం, మాడ వీధులను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి. చేస్తామని అన్నారు. ఆలయాన్ని అనుకొని ఉన్న చెరువు ను అభివృద్ధి చేయడానికి పరిశీలించడం జరిగిందని, సుమారు 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పూడిక పేరుకుపోయి, చెరువు లోతు తగ్గి సమాంతరంగా మారడం కారణంగా నీరు నిలువ సామర్థ్యం తగ్గిపోయిందని, వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను అదేశిచడం జరిగిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంత వాసులకు ఎయిర్ ఫోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానుట్లు తెలిపారు. ఓ ఆర్ ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు లతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌలిక వసతులు కల్పించుటకు ప్రణాళికలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని. మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సర్వే చేయించి అక్రమ నిర్మాణం తొలగిస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమ%శీ% లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, కుడా పిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు భీం రావు, సంతోష్ బాబు, సీతారాం, ఇరిగేషన్, కూడా, జిడబ్ల్యూ ఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- **ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల, నవంబర్03 (నినాదం న్యూస్) :** స్వచ్ఛంద సంస్థలు అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం,ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు వైద్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వైద్యులు సామాజిక సేవలో మొదటి వరుసలో ఉండాలన్నారు. జగిత్యాల డయాగ్నిస్టిక్ లో 135 రోగాలకు ఉచిత పరీక్షలు చేస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడికల్ కాలేజీ,సూపర్ స్పెసిలిటీ ఆసుపత్రి ఏర్పాటు తో ప్రజలకు నాన్యమైన వైద్య సేవలు అందుతా యన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని పజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్య క్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ మంచాల కృష్ణ, ప్యాక్స్ ఛైర్మెన్ సందీప్ రావు, రోటరీ క్లబ్ సభ్యులు,జిల్లా ఎస్సి ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,డిప్యూటీ డియం హెఓ శ్రీనివాస్ జైపాల్, వైద్యులు,నాయకులు బాల ముకుందం, గడ్డం నారాయణ రెడ్డి,చెరుకు జాన్,మహేశ్వర్ రావు, చిర్ర నరేశ్,అంజయ్య, మల్లయ్య, పరశు రామ్ గౌడ్,రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, గంగారాజం,గంగన్న,మహేశ్, శ్రీపాల్,తిరుపతి, మోహన్, మల్లేశ్, రమేశ్, సత్యనారాయణ రావు, అంజి రెడ్డి, బీరయ్య, వైద్యులు, ఆశా వర్కర్లు,ఏ ఎన్ ఎమ్ లు, ప్రజలు పాల్గొన్నారు.

## నేటికీ ప్రారంభం కాని వడ్ల కొనుగోలు కేంద్రాలు

- **కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 3(నినాదం న్యూస్) :** రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నా నేటికీ వడ్ల కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం బాధాకరం. ఈ విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, ఆచరణకు పొంతనే లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం వాటిలో ఇప్పటికే 4598 కొనుగోలు కేంద్రాలను కూడా తెరిచినట్లు పేర్కొంది. కానీ మాకు అందిన సమాచారం ప్రకారం. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలోనూ ఇంతవరకు వడ్ల కొనుగోలు ప్రారంభమే కాలేదు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్ల కుప్పలు పోసి రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు. వడ్ల కుప్పలతో కొనుగోలు కేంద్రాలన్నీ నిండిపోవడంతో స్థలం లేక వడ్లను తీసుకొచ్చిన రైతులు రోడ్లపై రాశులుగా పోస్తున్నారు. దీనివల్ల అటు రైతులకు, ఇటు వాహనదారులకు కూడా ఇక్కట్లు తప్పడం లేదు. దురదృష్టమేటంటే గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలవల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడ్లు తడిసిపోయాయి. చాలా చోట్ల కోతకు వచ్చిన పంట వర్షాలవల్ల నీళ్లపాలైంది. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని చొప్పదండి, సిరిసిల్ల మాన కొండూరు, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో వడ్లు తడిసిపోయాయి. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వడ్లు సైతం తడిసిపోవడంతో ఎక్కడ చూసినా ఎండబెట్టుకున్న ద్రుశ్యాలే కన్పిస్తున్నయ్. ఈ నేపథ్యంలో తక్షణమే వడ్ల కొనుగోళ్లను ప్రారంభించాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి. అట్లాగే ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని మెలిక పెట్టడం సమంజసం కాదు. అన్ని రకాల వడ్లకు కూడా బోనస్ చెల్లించి ఎన్నికల హామీని నెలబెట్టుకోవాలని కోరుతున్నాం. అట్లాగే వడ్ల కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ రైతుల పక్షాన అతి త్వరలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం. అందులో భాగంగా సోమవారం రోజున పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కార్యాలయాలకు వెళ్లి తహిసిల్దార్లకు బీజేపీ శ్రేణులు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిస్తున్నామని కోరారు.

## పట్టభద్రులు విధిగా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

- **ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 3(నినాదం న్యూస్) :** డిగ్రీ పట్టబద్ర ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుకు చివరి తేదీ 6 నవంబర్ 2024 అందుగ్గాను డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి కార్డ్, పాస్పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్,ఇమెయిల్ ఐడి, జతపరిచి ఫామ్ నెంబర్ 18 లో ఓటరు నమోదు చేసుకోగలరు. పట్టబద్రుల ఎమ్మెల్సీ నమోదు గాను 1 నవంబరు 2021 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారందరూ అర్హులు కనుక వెంటనే నమోదు చేసుకొగలరు. పట్టభద్రుల యొక్క వానిని ప్రభుత్వానికి వినిపించే విధంగా సరైన అభ్యర్థిని ఎన్నుకోడానికి అవకాశం కలుగుతుందని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. అందరు ఓటు హక్కు నమోదు చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త శ్రీనివాస కుమార్ సూచించారు.

## మా సమస్యలు పరిష్కరించండి

- **ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేసిన మార్కెట్ సిబ్బంది**



**జమ్మికుంట, నవంబర్3 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల యందు పని చేసే దాదాపు1060 మంది సెక్యూరిటీ గార్డ్స్ ని మినిమమ్ టైం స్కేల్ పద్ధతిన 1994 నుండి దశల వారిగా నియమితులమై దాదాపు 30 సంవత్సరాలుగా మార్కెట్ కమిటీల యందు వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నామని అందరిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కి తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగుల సంఘం తరుపున హుజురాబాద్ లో వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్విస్ వేతనం రూ.6700- లు ఇచ్చారని దాని తర్వాత మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్విస్ వేతనం 13వేలు చేశారని 11వ పి.ఆర్.సి.లో మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్విస్ వేతనం 19 వేలను ఇప్పిస్తూ మమ్మల్ని రెగ్యులర్ చేయడం వలన ప్రభుత్వం పై ఎటువంటి భారము పడదని మార్కెట్ సిబ్బంది సంపత్ గట్టయ్య కోరారు..

## శనిగరం లక్ష్మి చూపు సజీవం

- **నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు**
- **సంస్మరణ సభలో సదాశాయ ఫౌండేషన్ సభ్యులు**




**జమ్మికుంట, నవంబర్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శనిగరం తిరుపతయ్య మాతృమూర్తి శనిగరం లక్ష్మి ఈ మధ్య మృతి చెందారు. ఆదివారం హనుమకొండ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆమె సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదాశాయ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, శనిగరం లక్ష్మి మృతి చెందిన ఆమె కళ్ళు సజీవంగా ఉన్నాయని ఆమె మృతితో కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు దానం చేయడం జరిగిందని ఆ కండ్లను మరో ఇద్దరూ అందులకు అందించి వారికి చూపు వచ్చేలా చేయడం జరిగిందని వారు తెలిపారు. నేత్రదానంపై అవగాహనతో డాక్టర్ తిరుపతయ్య తన మాతృమూర్తి నేత్రాలను కుటుంబ సభ్యుల సహకారంతో దానం చేయడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. నేత్రదానంపై అపోహలు అవసరం లేదని మనం చనిపోయిన తర్వాతనే నేత్రాలను తీసుకుంటారని దాని ద్వారా మృతుడికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అతను చనిపోయినప్పటికీ అతని కండ్ల ద్వారా మరో ఇద్దరికి చూపు లభిస్తుందని ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడంపై అవగాహన పెంచుకొని ముందుకు రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ డాక్టర్ తిరుపతయ్య సుజాత రమాదేవి మనుమలు మనమరాలు హరికృష్ణ విజయ దేవేందర్ సుజాత సచిన్ శ్రేష్ఠ లకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి సదాశాయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జ్ఞాపికను అందజేశారు. సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ భువనగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పదవికి వన్నె తెచ్చిన నాయకుడు కోదండరాం

- **నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్**
- **కాంగ్రెస్ హయాంలో ఉద్యమకారులకు గుర్తింపు**
- **పది సంవత్సరాల విధ్వంసానికి పది నెలల్లో పరిష్కారం చేస్తున్నాం**
- **జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా**
- **మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం**





**జమ్మికుంట, నవంబర్ 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమంలో,తెలంగాణ రావడానికి కృషి చేసిన వ్యక్తి కోదండరాం అని,అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించినపార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఆ పదవికే ఆయన గౌరవాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.పదవీ పొందిన అనంతరం తొలిసారిగా హుజురాబాద్ ప్రాంతానికి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు.హుజురాబాద్ పట్టణంలో గల సిటీ సెంట్రల్ హాల్ జరిగిన పౌర సమాజంతో మాట ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లపాటు విధ్వంసం జరిగితే పది నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని,తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ఈనాటి మా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వారికి సముచిత స్థానాన్ని అందిస్తున్నామని అన్నారు.విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే ప్రభుత్వం విద్యావంతులైన ప్రొఫెసర్ హరగోపాల్,సూరేపల్లి సుజాత లాంటి వాళ్ళను విద్యాశాఖ అడ్వైసరీ బోర్డులో నియమించామని,ఆకునూరి మురళీ,పి.ఎల్ విశ్వేశ్వర్ లాంటి వాళ్ళను విద్యా కమిషన్ లో నియమించామని అన్నారు.అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణకు సుమారు రెండున్నర కోట్ల నిధులు కేటాయించామని అన్నారు.భవిష్యత్ లో ఇలాంటి సమావేశాలు జరుగుపుకోవడానికి వీలుగా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన అంబేద్కర్ భవనానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలకు సంబంధించి జమ్మికుంట,హుజురాబాద్ హాస్పిటల్స్ కు చెరొక పదిహేను లక్షలు ఇప్పటికే కేటాయించామని తెలిపారు.వైద్యుల కొరత ఉన్నది నిజమేనని దానికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజా,పౌర సమాజ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఇచ్చినందుకు నిర్వాహకులను అభినందించారు.గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పాత్రికేయుల నివేశన స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని,గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి చేసిన తప్పును మరల చేయకూడదనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నట్టు ఆలస్యం అయిన త్వరలో జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమస్య తెలిసిన కావాలనే జర్నలిస్టులను,ఎల్ఐసి వారిని మోసం చేశారని,ప్రజా ప్రభుత్వంలో ఏలాంటి మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నామని తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

- **పట్టభద్రులందరూ సద్వినియోగం చేసుకోవాలి**
- **కరీంనగర్ పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**



**కరీంనగర్, నవంబర్ 3(నినాదం న్యూస్) :** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ బి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణ కేంద్రంలోని గిద్దె గిద్దె పేరుమండ్ల స్వామి ఆలయ మైదానంలో వాకర్స్తో తో , జిల్లా గ్రంథాలయ లో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.రానున్న రోజుల్లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ రానున్నదని దానికనుంగా కొన్ని మార్పులను చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిసమస్య లను పరిష్కరిస్తామన్నారు .ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ అందిస్తున్నామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- **ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య**



**జమ్మికుంట, నవంబర్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్- బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక వసతి గృహాలు, రెసిడెన్స్ స్కూల్లో, బీసీ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మైనార్టీ గురుకుల పాఠశాలలో పిల్లలకు మూడవ తరగతి నుండి పీజీ విద్యార్థుల వరకు మెస్ చార్జీలు పెంచడం తో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మదన్ రావు, ఫిషర్మెన్ నాయకులు పింగిలి రాకేష్ బండి మల్లేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడగంటి రవీందర్, సతీష్ రెడ్డి, బుర్ర కుమార్ గౌడ్, దుగ్గల భాస్కర్, ఇమ్రాన్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జపానియా, దొడ్డే సదానందం, తోట సప్న,బుడిగే శ్రీకాంత్, మరియు సుమన్, చంచల శ్రీనివాస్, పందిళ్ళ శంకర్, మైస సాంబయ్య దాదాపు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు

## హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు పెంపు



**జగిత్యాల, నవంబర్3 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచిందని వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సి బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు.ఈ చార్జీలు ఈ నెల 1 నుండి అమలులోకి వచ్చాయని తెలిపారు. పెరిగిన చార్జెస్ కి అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లితండ్రుల నుండి సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రమేశ్, లక్ష్మీ నర్సయ్య, సభ్యులు భాగ్య, లాస్య, స్వప్న, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి సహాపంక్తి భోజనం చేసారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు అధిక ప్రాధాన్యత

- **ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచడం సంతోషకరం**
- **దీపావళికి విద్యార్థులకు ప్రభుత్వం కానుక**
- **నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ప్రణవ్ బాబు**



**జమ్మికుంట, నవంబర్ 3 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,పేద విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకోవాలనేదే తమ ప్రభుత్వ అభిమతమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ప్రభుత్వ హాస్టల్లో చదివే పేద విద్యార్థిని,విద్యార్థులకు ప్రతినెల చెల్లించే డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అనేక ఇబ్బందులు గురి చేసిందని గుర్తుచేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యలు ఒకొకటిగా తీరుస్తూ వారికి అండగా ఉంటూ,విద్యారంగంలో ఉద్యోగాల కల్పనలో ముందు ఉంటామని అన్నారు.

## వాల్మీకి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- **ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



**కరీంనగర్, నవంబర్ 3(నినాదం న్యూస్) :** వాల్మీకి హైస్కూల్స్ 2012-2013 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాలో విద్యార్థులు మేము సైతం మీ గెలుపులో భాగమై ఉంటాం అని పేరు, పేరున వారి కుటుంబ సభ్యులతో ఓటు నమోదు చేయడమే కాకుండా వారి బంధుమిత్రులతో ఓటు వేయిస్తాం అని మద్దతు తెలిపినారు. తెలంగాణ టీచర్స్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా దసరా సెలవులలో నార్త్ ఉత్తర తెలంగాణ క్రికెట్ పోటీలో జగిత్యాల వారియర్స్ టీం మొదటి స్థానం సాధించడం జరిగింది. దీని తర్వాత నెక్స్ట్ సెమి ఫైనల్స్ ఫైనల్స్ ఎల్బీ స్టేడియం లో జరుగుతుంది దానికి గాను మనకి ఢిల్లీ డిఫరెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి జెర్సీ స్పాన్సర్ చేయడం జరిగింది. అందులో భాగంగా ఈ కార్యక్రమం ఓపెనింగ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కార్యక్రమంని ఆవిష్కరణ చేయడం జరిగింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జీవీఆర్



**కరీంనగర్, నవంబర్ 3(నినాదం న్యూస్) :** మానకొండూర్ మండలం అన్నారం గ్రామశాఖ అధ్యక్షులు పడకంటి వీరేశం అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతిక కాయానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా ఛైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ పరామర్శలో వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ నల్ల గోవింద రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండింటి శ్యామ్సన్, పిట్టల మధు, బోడ రాజశేఖర్, పురం అనీల్, రాచర్ల రామస్వామి, అరెల్లి గోపాల్ ఇతర నాయకులు ఉన్నారు.

## గొల్లపల్లిలో నీటి సమస్య పరిష్కరించండి



**జమ్మికుంట, నవంబర్3 (నినాదం న్యూస్) :** వీణవంక మండలంలోని మామిడాలపల్లి - గొల్లపల్లిలో 10 రోజులుగా నీటి సమస్యను కాలనీవాసులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కి నీటి సమస్యపై తెలియజేసినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల యాదవ సంఘ అధ్యక్షుడు మ్యాకల కొమురయ్య మండిపడ్డారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ లో నిధులు లేవని చెప్తున్నారని తాత్కాలికంగా నీటి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు నీటిని సరఫరా చేసే పరిస్థితి నెలకొందని అన్నారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, వంగ రమేష్,రాకేష్,రాజు,ప్రవీణ్,మనోజ్,ప్రదీప్,సది తదితరులు పాల్గొన్నారు..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**జగిత్యాల, నవంబర్ 3 (నినాదం న్యూస్):** జగిత్యాలకు చెందిన శారద విద్యానిలయం ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముప్పై సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఇరవై మంది ఉపాధ్యాయులను శాలువా....మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డల కిరణ్, సిరిపురం శ్రీనివాస్, పెండెం మహేందర్, బెజ్జంకి అజిత్ రావు, లవంగా రాజేందర్, మోగులోజి ప్రవీణ్, రాచర్ల భూషణ్, చంద శ్రీనివాస్, రాగిల్ల వెంకటేష్, తిరుపతి, అజిత్, కడకుంట్ల జగదీశ్వర్, హరీష్, కరబూజ రవీందర్, దొంతుల ప్రవీణ్, బోగ ప్రవీణ్, కట్లకుంట శంకర్, ముల్క శైలజ, అంబటి మాధవి, శిరిష, శశికళ, సూచిత్ర, రోజ, పాల్గొన్నారు.



విటమిన్ సి.. ఆరోగ్యానికే కాదు.. చర్మానికి చాలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేస్తే మొటిమలు, మచ్చలతో పాటు చాలా సమస్యలు దూరం. మరి అలాంటి విటమిన్ సి సీరమ్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం. ముఖాన్ని మెరిపించే విటమిన్ సి సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేయండి.. చాలా మందికి ముఖంపై మొటిమలు, చ్చలు, పిగ్మంటేషన్, అన్‌ఈవెన్ స్కిన్ వంటి సమస్యలు ఉంటాయి. ఇవన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అందులో ఒకటి విటమిన్ సి సీరమ్ రాయడం. అయితే, దీనిని చాలా మంది కొంటుంటారు. ఇవి చాలా ఎక్స్‌పెన్సీవ్. అలా కాకుండా ఈ సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

# అవని

# ముఖాన్ని మెరిపించే విటమిన్ సి సీరమ్





## కావాల్సిన పదార్థాలు

విటమిన్ సి క్యాప్సూల్ -4
తేనె -ఓ చెంచా
గ్లిజరిన్ - ఓ చెంచా
అలోవెరా జెల్ - ఓ చెంచా

తయారీ విధానం..
విటమిన్ సి ట్యాబ్లెట్స్ మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. వాటిని తీసుకుని మెత్తగా చేయాలి. ఓ గిన్నె తీసుకుని అందులో విటమిన్ సి ట్యాబ్లెట్స్ పొడి, తేనె, గ్లిజరిన్, అలొవేరా జెల్ వేసి బాగా కలపాలి. అంతే సీరమ్ రెడీ.

**బెనిఫిట్స్...** విటమిన్ సీ సీరమ్ అనేది స్కిన్ రొటీన్‌లో చాలా మంచిది. దీనిని రాయడం వల్ల నెమ్మదిగా చర్మంలోకి చర్మంలోకి చొచ్చుకుపోయి మొటిమలు, మచ్చలు, పిగ్మంటేషన్‌ని దూరం చేస్తుంది. దీనిని మాస్క్, ఫేస్ ప్యాక్‌ల్లో వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ కాంతివంతంగా మెరుస్తుంది.

ఎలా అప్లై చేయాలి..
ముందుగా ముఖాన్ని క్లీన్ చేశాక ఏదైనా టోనర్‌ని కొద్దిగా రాయండి. ఆ తర్వాత విటమిన్ సి సీరమ్ అప్లై రెండు నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి. పగటి పూట సీరమ్‌ని అప్లై చేసి మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ లోషన్ రాయండి. ఎందుకంటే బయటికి వెళ్ళినప్పుడు ఎండవల్ల రేడియేషన్ రాకుండా.

**రాత్రి వాడడం...** మీరు రాత్రి పూట సీరమ్ అప్లై చేయాలనుకుంటే ముందుగా ముఖాన్ని క్లీన్ చేసి సీరమ్ రాయండి. తర్వాత మాయిశ్చరైజర్ రాయండి. ఈ సీరమ్‌లో గ్లిజరిన్, తేనె ఉంటుంది. కాబట్టి కాస్తా జిగటగా అనిపిస్తుంది. కానీ, కచ్చితంగా మంచి రిజల్ట్స్ ఉంటాయి.

**సైడ్ ఎఫెక్ట్స్....** ఈ సీరమ్ వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా అని అనుకుంటారు. చాలా వరకూ దీని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ముందుగా ప్యాచ్ టెస్ట్ చేయండి. దీనిని మీరు ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి. తయారు చేసిన సీరమ్‌ని 15 రోజులు వాడుకోవచ్చు.




**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



## హైపర్‌టెన్షన్ ఎన్ని రకాలో తెలుసా..?

హైపర్‌టెన్షన్.. ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటోన్న ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ధమనుల్లో రక్తం అధిక ఒత్తిడితో ప్రసరించడం, ఇతర అంశాల వల్ల అధిక రక్తపోటు తలెత్తే అవకాశం ఉంది. వయసు మీదపడడం, జన్యుపరమైన అంశాలు అధిక రక్తపోటుకు దారితీయొచ్చు. ఉప్పు అధికంగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వంటివి హైపర్‌టెన్షన్‌ను తీవ్రతరం చేస్తాయి. దీనివల్ల గుండె పోటు, కిడ్నీ సమస్యలు.. వంటి ప్రాణాంతక అనారోగ్యాల బారిన పడే ముప్పు ఎక్కువగా ఉంటుంది. బీపీ పెరిగితే.. తీవ్రమైన తలనొప్పి, ఛాతీ నొప్పి, తలతిరగడం, ఊపిరి ఆడకపోవడం, ఆందోళన, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపర్‌టెన్షన్‌లో రకాలు, స్టేజ్‌లు గురించి పరాస్ హెల్త్ గుర్గావ్‌లోని కార్డియాలజీ డైరెక్టర్ యూనిట్ హెడ్ డాక్టర్ అమిత్ భూషణ్ శర్మ మనకు వివరించారు.?




**హైపర్ టెన్షన్స్ రకాలు..**
ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్ అని కూడా అంటారు. ఇది చెడు ఆహార అలవాట్లు, సరైన జీవనశైలి పాటించకపో వడం, వయస్సు మీదపడటం, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల.. ప్రైమరీ హైపర్‌టెన్షన్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే.. కంట్రోల్‌లో ఉంటుంది.

**సెకండరీ హైపర్‌టెన్షన్...** సెకండరీ హైపర్ టెన్షన్ శరీరంలో కోలుకోలేని మార్పుల వల్ల వస్తుంది. ఈ హైపర్‌టెన్షన్‌ను మెడిసిన్ తీసుకోవడం, శస్త్రచికిత్స ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. ధమనుల సన్నబడటం, అడ్డుపడటం, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్, గ్రంథి సమస్యల కారణంగా సెకండరీ హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఉంది.?

**రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్...**
రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్ మందులతో కూడా నియంత్రిం చడం కష్టం. సెకండరీ హైపర్‌టెన్షన్ మాదిరి గానే, ఇది రావడానికి సరైన కారణాలు కూడా తెలియవు. కారణాన్ని గుర్తించిన తర్వాత, మెడిసిన్ ద్వారా విజయవంతంగా చికిత్స చేయవచ్చు.?

**ప్రాణాంతక రక్తపోటు...**
ఇది రక్తపోటు యొక్క అత్యంత తీవ్రమైన హైపర్‌టెన్షన్. దీని కారణంగా.. హైపర్‌టెన్షన్ పెరుగుతుంది. శరీరంలోని అవయవాలకు నష్టం జరుగు తుంది.

**ఐసోలేటెడ్ సిస్టోలిక్ హైపర్‌టెన్షన్..** వృద్ధులలో ఇది అత్యంత సాధారణంగా కనిపిస్తుంది. ధమనులు గట్టిపడటం వల్ల ఇది జరుగుతుంది.

**హైపర్‌టెన్షన్ స్టేజస్..** హైపర్‌టెన్షన్ కాలక్రమేణా వ్యక్తికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఇది పెరిగే కొద్దా దశల వారీగా పురోగమిస్తుంది. హైపర్‌టెన్షన్ నాలుగు దశలలో ఉంటుంది..

**జనరల్..** ఈ దశలో, రక్తపోటు సాధారణంగా 120/80 mm Hg వద్ద ఉంటుంది. ఇలా ఉంటే వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం.

**ఎలివేటెడ్...** ఈ దశలో, సిస్టోలిక్ రక్తపోటు 120 నుంచి 129 mm Hgమధ్య ఉంటుంది. దయాస్టొలిక్ రక్తపోటు 80 mm Hg కంటే తక్కువగా ఉంటుంది. ఇది ప్రధానంగా అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహార ఎంపికల కారణంగా వస్తుంది. అయినప్పటికీ.. బరువు కంట్రోల్‌లో ఉంచుకోవడం, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. రెగ్యులర్ చెకప్, ఒత్తిడి నిర్వహణ కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.


**స్టేజ్ 1..** ఈ స్టేజ్‌లో ఒక వ్యక్తి హైపర్‌టెన్షన్ రీడింగ్ 130–139 mm Hg లేదా 80–89 mm Hg ఉంటుంది. డాక్టర్స్ ఈ దశలో మందులను సిఫార్సు చేస్తారు. అయినప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, సోడియం తక్కువగా తీసుకోవడం, బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. ఇది కంట్రోల్‌లో ఉంటుంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# మార్కెట్

## బంగ్లాదేశ్‌కు అల్టిమేటం...

### ఏడో తేదీ లోపు బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సప్లయ్ నిలిపేస్తామన్న అదానీ పవర్




పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ గట్టి షాక్ ఇచ్చింది. బకాయిలు చెల్లించక పోవడంతో బంగ్లా దేశ్‌కు విద్యుత్ సరఫరా తగ్గించిన అదానీ పవర్.. బకాయిల చెల్లింపునకు గడువు పెట్టింది. ఈ నెల ఏడో తేదీ లోగా బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపేస్తామని అల్టిమేటం జారీ చేసింది. ప్రస్తుతం అదానీ పవర్ సంస్థకు బంగ్లాదేశ్ ప్రభుత్వం రూ.7,200 కోట్లు (850 మిలియన్ డాలర్లు) బకాయి ఉంది. ఈ బకాయి చెల్లింపు విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని బంగ్లాదేశ్ పవర్ డెవ లప్ మెంట్ బోర్డుకు, అదానీ పవర్‌కు మధ్య ఏమైనా సెటిల్మెంట్ జరిగిందా? అన్న విషయమై క్లారిటీ మిస్ అయ్యింది. బకాయిలు చెల్లించ దంతోపాటు సెక్యూరిటీ ఆఫ్ పేమెంట్ కోసం సుమారు రూ.1500 కోట్ల (170 మిలియన్ డాలర్లు)కు అక్టోబర్ 31 లోగా లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేయాలని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు అదానీ పవర్ డెడ్ లైన్ పెట్టింది. కృషి బ్యాంకు ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ ఇది పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ లో భాగం కాదని బీపీడీబీ వర్గాలు తెలిపాయి. డాలర్ల కొరత వల్ల విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడానికి మరో కారణం అని ఆ వర్గాల కథనం. ఫలితంగా అక్టోబర్ 31 నుంచి జార?ండ్ లోని గొడ్డా పవర్ ప్లాంట్ నుంచి 1496 మెగావాట్ల విద్యుత్ బదులు 724 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసింది. ఇటీవల రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్న బంగ్లాదేశ్ లో ఆర్థిక సమస్యలు కూడా ఉన్నట్లు కనిపిస్తున్నది. గత నెలలో సుమారు 90 మిలియన్ల డాలర్ల విద్యుత్ బిల్లుల బకాయిలను అదానీ పవర్ కు బీపీడీబీ చెల్లించినట్లు సమాచారం. నెలవారీ 90–100 మిలియన్ డాలర్ల విద్యుత్ బిల్లులకు కేవలం 20–50 మిలియన్ డాలర్లు మాత్రమే చెల్లిస్తూ రావడం వల్లే బకాయిలు పెరిగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక, రాజకీయ సంక్షోభం నేపథ్యంలో బంగ్లాదేశ్ పవర్ సంస్థలు పవర్ పర్చేజింగ్ తగ్గించుకుంటున్నాయి. ఎన్టీపీసీతోకూడిన జాయింట్ వెంచర్ బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్ షిప్ పవర్ కంపెనీ సైతం బొగ్గు కొరత వల్ల సగానికంటే తక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నది. అదానీ పవర్ తయారు చేసే విద్యుత్ మీద యూనిట్ కు రూ.10–12 పలుకుతుంది. ఇండోనేషియా, ఆస్ట్రేలియాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బొగ్గుతో తయారు చేస్తున్న విద్యుత్ చార్జీలు కాస్త ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

### ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం

## నిఘా అవగాహన వారోత్సవాలలో భాగంగా వాకథాన్




**హైదరాబాద్:** నిఘా అవగాహన వారోత్స వాలలో భాగంగా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఈ ఆదివారం నవంబర్ 3వ తేదీన వాకథాన్ నిర్వహించింది. హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లోని అన్ని కార్యాల యాల ఉద్యోగులు, ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం నిఘా అవగాహన వారోత్సవాలు (వీఏడబ్ల్యు) జరుపుకుంటారు. ఉన్నత నిజాయితీకి ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతితో సమానంగా ఈ ఉత్సవాలు ఉంటాయి. ఎల్ఐసీలో ఈ కార్యకలాపాలు అక్టోబర్ 28 న నిజాయితీ ప్రతిజ్ఞతో ప్రారంభమై ఆదివారం రోజు నిర్వహించిన వాకథాన్‌తో ముగిశాయి. ఈ వారంలో, ఉద్యోగులలో అవగాహన కల్పించే లక్ష్యంతో ఆన్‌లైన్ క్విజ్, ఆన్‌లైన్ వ్యాస రచన పోటీలు నిర్వహించబడ్డాయి. నేటి వాకథాన్‌లో 450 మంది సిబ్బంది మరియు ఏజెంట్లు పాల్గొన్నారు. జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ఈ వాక్‌ను ప్రారంభించారు, ఇది తెలుగుతల్లి ఫ్లైఓవర్, మింట్ కాంపౌండ్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్, ప్రసాద్ ఐమాక్స్, లుంబినీ పార్క్ మీదుగా ఎల్ఐసీ జోనల్ కార్యాలయంలో ముగిసింది. మార్గమంతా నిఘా అవగాహనపై అవగాహన కల్పించే సందేశాలను ప్రదర్శించే ప్లకార్డులు ప్రదర్శించబడ్డాయి. తరువాత జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు, దీనిలో ఆయన మన దైనం దిన కార్యకలాపాలలో అవినీతిని అరికట్టడంలో నిరోధక వ్యవస్థ అవసరం మరియు నిఘా వ్యవస్థ ద్వారా అవినీతి నిరోధక ప్రాముఖ్యతను వివరించారు. ఎల్ఐసీ తన యొక్క మొదటి నిఘా మాన్యువల్‌ను ప్రారంభించిందని, దీనిని సిఈఓ, ఎండీ సిద్ధార్థ్ మొహంతి ముంబైలోని సెంట్రల్ ఆఫీస్‌లో ఆవిష్కరించారని ఆయన తెలిపారు. ప్రాంతీయ మేనేజర్ ఆర్ సతీష్ బాబు మాట్లాడుతూ, నిఘా అవగాహన వారోత్సవాల ఉద్దేశ్యం అవినీతి యొక్క దుష్ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడమేనని అన్నారు. జోనల్ నిఘా అధికారి కె. సునందన్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం సీవీసీ ఉపన్యాసాలు ఇస్తున్నారని, పాఠశాల మరియు కళాశాలలలోని విద్యార్థుల మనస్సులకు అవినీతి నిరోధక నిఘా సందేశాన్ని అందించడానికి ఇవి ఉపయోగ పడతాయనీ అన్నారు. వారు సమాజాన్ని విస్తృతంగా ప్రభావితం చేయగల స్థితిలో ఉంటారన్నారు. ఎం. రవి కుమార్, ఉతప్ జోసెఫ్, జి. మధుసూదన్, ప్రమోద కుమార్ సాహు మరియు ఇతర ఉన్నతాధికారులు ఈ వాకథాన్‌లో పాల్గొన్నారు. పోలీసు బృందాలు ట్రాఫిక్ నియంత్రణలో సహాయం అందించాయి మరియు ఈవెంట్ సజావుగా నిర్వహించడంలో సహాయపడ్డాయి. కాగా కేంద్ర నిఘా కమిషన్, 2024 నిఘా అవగాహన వారోత్సవాలను "దేశ సంపద కోసం సమగ్రత సంస్కృతి" అనే ఇతివృత్తంతో ప్రారంభించిన విషయం తెలిసిందే.

## భారతీయ కంపెనీలపై అమెరికా వేటు..



రష్యాతో సైనిక సంబంధాల కారణంగా పలు భారతీయ కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించగా, దీనిపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికాతో మాట్లాడుతున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ భారతీయ కంపెనీలు రష్యా సైనిక–పారిశ్రామిక స్థాపనకు మద్దతు ఇస్తున్నాయని అమెరికా ఆరోపిస్తోంది. ఈ విషయమై అమెరికాతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. వ్యూహాత్మక వాణిజ్యం, నాన్–ప్రొలిఫెరేషన్ నియంత్రణలపై భారత్‌కు 'బలమైన చట్టపరమైన, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్' ఉందని ఆయన అన్నారు. భారత్ మూడు ప్రధాన బహుపాక్షిక నాన్–ప్రొలిఫరేషన్ ఎగుమతి నియంత్రణ పాలనలలో కూడా సభ్యులుగా ఉన్నామని స్పష్టం చేశారు. జైస్వాల్ మాట్లాడుతూ.. "భారతదేశం స్థాపించిన నాన్–ప్రొలిఫెరేషన్ ఆధారాలకు అనుగుణంగా, ఎగుమతి నియంత్రణ నిబంధనల గురించి భారతీయ కంపెనీలకు అవగాహన కల్పించడానికి అన్ని సంబంధిత విభాగాలు,ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. అమలు చేస్తున్న కొత్త చర్యల గురించి కూడా తెలియజేస్తాం. కొన్ని పరిస్థితులలో భారతీయ కంపెనీలను ప్రభావితం చేయవచ్చు." అని పేర్కొన్నారు. అసలు విషయం ఏమిటి? చైనా, స్విట్జర్లాండ్, థాయ్‌లాండ్, టర్కీ దేశాలకు చెందిన కంపెనీలపై కూడా రష్యాకు అధునాతన సాంకేతికత, పరికరాలను సరఫరా చేసినందుకు ఆంక్షలు విధించినట్లు యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్లోబల్ పైరసీ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించడంతో పాటు, రష్యా యొక్క సైనిక–పారిశ్రామిక స్థావరం కోసం దేశీయ రష్యన్ దిగుమతిదారులు, కీలక వస్తువులు, ఇతర వస్తువుల ఉత్పత్తిదారులను కూడా ఈ చర్య లక్ష్యంగా చేసుకుంటుందని ప్రకటన తెలిపింది.

## బీఎస్ఈ టాప్ 10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.లక్ష కోట్లు లబ్ధి




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్–10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,07,366.05 కోట్లు పెరిగింది. వీటిలో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐసీఐసీఐ బ్యాంకు భారీగా లబ్ధి పొందాయి. సంవత్ 2081 ప్రారంభం సందర్భంగా శుక్రవారం బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మూరత్ ట్రేడింగ్ నిర్వహించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 321.83 పాయింట్ల లబ్ధి పొందింది. మూరత్ ట్రేడింగ్ లో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభపడ్డాయి. టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ నష్టాలతో ముగిశాయి. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.36,100.09 కోట్లు పెరిగి రూ.7,32,755.93 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం- క్యాప్ రూ.25,775.58 కోట్లు పుంజుకుని రూ.9,10,686.85 కోట్లకు చేరింది.భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,887.74 కోట్లు వృద్ధి చెంది రూ.5,88,509.41 కోట్లకు చేరుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం–క్యాప్ రూ.15,393.45 కోట్ల వృద్ధితో రూ.18,12,120.05 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ ఎం–క్యాప్ రూ.10,671.63 కోట్లు పెరిగి రూ.6,13,662.96 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం–క్యాప్ రూ.2,537.56 కోట్లు పుంజుకుని రూ.5,96,408.50 కోట్ల వద్ద నిలిచింది. న్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.38,054.43 కోట్ల నష్టంతో రూ.7,31,442.18 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ ఎం–క్యాప్ రూ.27,299.54 కోట్ల పతనంతో రూ.9,20,299.35 కోట్లకు చేరుకున్నది. టీసీఎస్ ఎం–క్యాప్ రూ.26,231.13 కోట్లు నష్టంతో రూ.14,41,952.60 కోట్ల వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం–క్యాప్ రూ.3,662.78 కోట్లు నష్టపోయి రూ.13,20,076.65 కోట్లకు చేరుకున్నది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ–30లోని టాప్–10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఎల్ఐసీ నిలిచాయి.

## రాజకీయాలకతీతంగా..

## సేవకుడిగా పని చేస్తా

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ నవంబర్ 03 (నినాదం న్యూస్):**
రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపి స్తే రాజకీయాలకు అతీతంగా సేవకుడిగా పనిచే స్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని యశోద నర హరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ప్రైవేట్ లెక్చరర్స్ తో పాటు, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాన్ని ని ర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న నిరుద్యో గ సమస్యలను రూపుమాపాతానని ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. పట్టబ ద్దుల అభ్యున్నతే నా ఎజెండాగా ముందుకు పో తానని, ప్రైవేట్ ఉపాధ్యాయు లకు కనీస గౌరవ వేతనం అందేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యో గులకు స్వయం ఉపాధి కల్పనతో పాటు విద్యా రంగా అభివృద్ధికి పట్టబద్దుల సంక్షేమానికి కృషి చేస్తానని స్కాలర్షిప్ బకాయిల విడుదలకు ప్రభు త్వంతో మాట్లాడి ఇప్పిస్తానన్నారు. గతంలో ఎ మ్మెల్సీ పదవి కేవలం రాజకీయాలకే వాడుకు న్నారే తప్ప పట్టపదులకు ఒరిగిందేమీ లేదన్నారు. పనికి తగ్గ వేతనం తో పాటు హెల్త్ కార్డులు, మిని మం బేసిక్ శాలరీ అమలుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా నిలిచి ఆశీర్వదించం డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసు కువచ్చినట్లే పట్టబద్దుల సంక్షేమానికి ప్రత్యేక ప్ర ణాళికను రూపొందిస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అంతటి అన్నయ్య గౌడ్ ను ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మ ర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలిపిస్తే గ్రంథాలయ భవనానికి కృషి చేస్తానని పేర్కొ %శ్రీ%న్నా రు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి మునిందర్, తా నిపర్తి తిరుపతిరావు, జిల్లా ప్రైవేట్ లెక్చరర్స్ అ సోసియేషన్ అధ్యక్షుడు వేముల కిరణ్, కాసర్ల మధు సూదన్ రెడ్డి, కందుల సునీల్, ముత్యం న రేష్, మద్దెల రామకృష్ణ, ఎంబడి దేవేందర్, అంజి, సంతోష్, మంద శివకుమార్ తదితరులున్నారు.

## గ్రంథాలయ, మార్కెట్ చైర్మన్‌లకు

## ఘన సన్మానం



**సుల్తానాబాద్, నవంబర్ 02 (నినాదం న్యూస్):**
నూతనంగా నియమితులైన పెద్దపల్లి జిల్లా గ్రంథా లయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబా ద్ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావులను మాజీ జెడ్పిటిసి సరూప ప్రకాష్ రావు నివాసంలో రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి పూ ల బోకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం తిరు పతి రెడ్డి, పురుషోత్తరావు, రాజన్న, జనార్ధన్, గోపాల్ రావు, వెంగల్ రావు, పల్ల వాసు, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, పెద్దన్న తదితరులు పాల్గొ న్నారు.

## 15లోపు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో

## ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**బెల్లంపల్లి నవంబర్ 3 (నినాదం న్యూస్):**




బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపె న్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీలో ప్రవేశం కోసం ఈ నెల 15లోపు దర ఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాం బరంలు తెలిపారు. గతంలో పలు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియ జరగగా ఈనెల15వరకు మరోసారి గడువు పొడిగించినట్లు తెలిపారు. దాదాపు 40మంది విద్యార్థులు అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుని వెరిఫికేషన్ చేయించుకోకుండా, అడ్మిషన్ ఫీజు చెల్లించకుండా ఉన్నారని పేర్కొన్నారు. వారంతా వెంటనే కళా శాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకుని అడ్మిషన్ ఫీజు చెల్లించి నట్లయితేనే వారికి డిగ్రీలో ప్రవేశం లభిస్తుందని తెలిపారు. వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## అస్వస్థకు గురైన విద్యార్థినులను

## పరామర్శించి ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్ నవంబర్ 03(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లోని గిరిజన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు బుధవారం రోజున కలుషిత ఆహారం కలుషిత నీటి వలన 30మంది విద్యార్థినిలు తీవ్ర అశ్వస్థతకు గురి కాగా, ఆదివారం రోజున తీవ్ర అశ్వస్థతకు గురైన ఇద్దరు విద్యార్థినిలను మంచిర్యాల లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూన్నారని తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారిని పరామర్శించినారు. వైద్యుల సలహా మేరకు ఆ విద్యార్థినిలను హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి కీ తరలించాలని వసతి గృహ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె వెంట మంచిర్యాల గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గంగారామ్, పాఠశాల వసతి గృహ ఇంచార్జి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.

# రైతులను మోసం చేస్తే సహించేది లేదు

- ప్రతి గింజకు మద్దతు ధర కల్పిస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి,నవంబర్ 03(నినాదం న్యూస్):**
రైతులను మోసం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్, నారాయణపల్లి, ర్యాకల్ దేవ్ పల్లి, రాములపల్లి గ్రామాల్లో మరియు సుల్తానాబాద్ మండలం, కందునూరిపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలల్లో ఐకెపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనదేనని, ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆలాగే సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు పొంది నిఆర్భయంగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. రైతులు యాసంగి పంటను అనురాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూచించారు అలా వేసుకోవడం ద్వారా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేస్తూ డిసెంబర్ నెలలోనే నాట్లు వేసుకునే విధంగా నార్లు వే సుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సమా రాజేశ్వర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ లు విజయ భాస్కర్ రెడ్డి ,సిరిగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, సాయిరి మహేందర్, రాములు చిలుక సతీష్, వెగలం అబ్బయ్య గౌడ్, లాబు రవి, సంతోష రావు , వెంకటేశ్వర రావు, సంతోష్ రావు, తిరుపతి గౌడ్, సత్యం, అమ్ముల రమేష్, వెంకటేష్, రమేష్, కొండల్ రెడ్డి , శేఖర్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థో విభాగానికి కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష అభినందన



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 02( నినాదం న్యూస్):**
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థో సర్జరీలు గణనీయంగా పెరిగేందుకు కృషి చేసిన ఆర్థోపెడిక్ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నెలకు కేవలం నాలుగు చొప్పున ఆర్థో సర్జరీ లు జరిగాయని తెలిపారు. ఆగస్ట్ నెలలో 29, సెప్టెంబర్ నెల లో 40, అక్టోబర్ నెల లో 51 సర్జరీలు పెరుగుతూ వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు కుమార్, శ్రీనివాస్ రెడ్డి అందుబాటులో ఉన్నారని క్లిష్టమైన ఆర్థో సర్జరీలను నైపుణ్యం, అనుభవంతో సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. జిల్లా ఆస్పత్రిలో క్లిష్టమైన హై రిస్క్ కేసులను హ్యాండిల్ చేయగల మత్తు వైద్య నిపుణులు అందుబాటులో వున్నారని తెలిపారు. కాళ్ళు వంకరగా పుట్టిన ఆరుగురు నవజాత శిశువులకు చికిత్స చేశారన్నారు. జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ 5న పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పెద్దపల్లి మున్సిపాలిటీ%ఽ% రూరల్, సుల్తానాబాద్, జూలపల్లి ,ఎలిగేడు ,ధర్మారం ,కాల్వ శ్రీరాంపూర్, ఓదెల 6న మంథని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంథని మున్సిపాలిటీ రూరల్, ముత్తారం రామగిరి, కమాన్ పూర్ నవంబర్ 7న గోదావరిఖని సింగరేణి ఆర్జి-1 కమ్యూనిటీ హాల్ లో రామగుండం ,పాలకుర్తి, అంతర్గాం మండలాల దివ్యాంగులకు ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారీరక దివ్యాంగులకు, బధిరులకు ,అంధులకు మానసిక దివ్యాంగులకు ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు చేతి కర్రలు, వినికిడి యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, ప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్, ఉపకరణాలు అలింకో సంస్థ ద్వారా అర్హులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ట్రై సైకిల్( బ్యాటరీ) పొందుటకు 80 శాతం వైకల్యం, ఇతర ఉపకరణాలకు 40% వైకల్యం ఉండాలని తెలిపారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- వడ్ల కొనుగోలు కేంద్రాలను, పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, నవంబర్ 03 (నినాదం న్యూస్):**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రా వుస్పష్టం చేశారు. ఆదివారం సుల్తానాబాద్ మం డలం కందునూరిపల్లి, సుగ్లంపల్లి గ్రామాలల్లో ఐ కేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించేబాధ్యతతనది అన్నారు. ప్రతి సెంటర్ల లో బస్తా 41 కి, వడ్లను కాంటవేయాలని, ఎక్కువ తూకం వేసిన వారిపై కఠిన చర్యలు తప్ప వని సెంటర్ ఇన్చార్జిలను హెచ్చరించారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతా యుతంగావ్యవహరించాలని ఆయన కోరారు. తా ను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల గత సంవత్సర కాలంగా వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశా మని చెప్పారు. రైతులు యాసంగి పంటను అను రాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూ చించారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 1 వార్డు శ్రీ రాములపల్లి, శాస్త్రి నగర్ లో ప్యాకేజీ 3 టియు ఎ ఫ్ ఐ డి సి నిధుల నుండి 41 లక్ష 21వేల రూపా యల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న సి.సి రోడ్డు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, 1 వ వార్డు కౌ న్సిలర్ పసెడ్ల సమత సంపత్, 11 వ వార్డు కౌ న్సిలర్ రేవెల్లి తిరుపతి, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, పన్నాల రాములు, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష రావు, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్య కర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు సుగ్లాం పల్లి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయండి



**సుల్తానాబాద్, నవంబర్ 03 (నినాదం న్యూస్):**
ఎమ్మెల్యే గారు సుగ్లంపల్లి గ్రామపంచాయతీగా ఏ ర్పాటు చేయండి అని, ఉపాధి లేక ఇబ్బంది పడు తున్నామనిమహిళల గోస ఎమ్మెల్యేకి వినిపించా రు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే ము న్సిపాలిటీలో సుగ్లంపల్లి, శ్రీరాములపల్లి గ్రామాల ను విలీనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. త ద్వారా ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులకు పడుతున్నామని ఎమ్మెల్యేకు విన్నవించారు. గ తంలో గ్రామపంచాయతీ ఉన్న సమయం లో ఉ పాధి హామీ పథకం పనులు ద్వారా జీవనం గడిపే వారని అన్నారు, గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు మా పిల్లలకు నవోదయ, గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి అవకాశాలు ఉండేదని అన్నా రు. మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటి నుండి మా పిల్లలకు విద్య అవకాశాలు లేకుండా పోయా యని, అలాగే ఇంటి పన్నులు కట్ట లేక ఇబ్బందు లకు గురైతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చే శారు. ప్రజల కష్టాలు తీర్చే నిజమైన నాయకుడు మీరేనని, గత పాలకుల స్వార్థ రాజకీయాల కోసం మున్సిపాలిటీలో విలీనం చేశారని ఆవేదన విని పించారు. ఇప్పటికైనా మా మొర ఆలకించి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మహిళ లు, గ్రామ ప్రజలు కోరారు.

### కార్పొరేట్ శక్తుల నుంచి

## దేశాన్ని కాపాడేది కమ్యూనిస్టు పార్టీలే



**బెల్లంపల్లి నవంబర్ 3 (నినాదం న్యూస్):**
మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం నుండి దేశాన్ని కాపాడేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని యంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు అన్నారు. బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 7న హైదరాబాద్ లోని సుందరయ్య భవన్ లో యంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం, వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ గోడ ప్రతులను సంఘటిత కార్మికుల సమక్షంలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, వారి హక్కులను కాల రాస్తుందని, 44చట్టాలను 4 చట్టాలుగా క్రోడీకరించిందని, మణిపూర్ లాంటి రాష్ట్రంలో ఈనాటికి విధ్వంసం జరుగుతున్నా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని మార్చకుండా శాంతి భద్రతలకు భంగం కలుగచేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, మతాల, కులాల మధ్య చిచ్చులు పెడుతు పాశవిక హత్యలను ప్రేరేపిస్తున్నారని, విద్యా, వైద్యం తదితర రంగాలకు సంబందించి కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానిలకు అప్పనంగా అప్ప చెబుతున్నారని అన్నారు. ఈ నెల 7న జరిగే జాతీయ సెమినార్ లో విద్యార్థి, యువజన, మహిళ, కార్మిక కర్షక, కవులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యకమంలో కందుల లక్ష్మణ్, నారాయణ, మల్లయ్య, రాజారాం, అన్వేష్, ఆనంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం



**మంథని నవంబర్ 3 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో యాదవ కులస్తులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సింగనవేణ సదయ్య యాదవ్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పెగడ కుమార్ యాదవ్, బక్కతట్ల వినీత్, చుంచు లింగయ్య, సింగనవేన సమ్మయ్య, తాత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి జిల్లా రెడ్డి సంఘం

## గౌరవ అధ్యక్షుడిగా పోతిపెద్ది కిషన్ రెడ్డి



**మంథని నవంబర్ 3 ని(నాదం న్యూస్):**
ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన పోతిపెద్ది కిషన్ రెడ్డిని పెద్దపెల్లి జిల్లా రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షునిగా సభ్యులు ఎన్నుకున్నారు. శనివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో రెడ్డి సంఘం సభ్యులు సమావేశం నిర్వహించుకుని నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముత్తారం మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముత్తారం మండల రెడ్డి సంఘం తరఫున జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేస్తా


### -జిల్లా అధికార ప్రతినిధి సామల రాజేంద్రప్రసాద్

**సుల్తానాబాద్, నవంబర్ 03 (నినాదం న్యూస్):**



పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేస్తానని జిల్లా అ ధికార ప్రతినిధి సామల రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చే శారు. సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన సా మల రాజేంద్రప్రసాద్ ను తెలంగాణ చేనేత ఐక్య వేదిక పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా నియమి స్తూజిల్లా అధ్యక్షులుఆదేపుశంకర్ ఉత్తర్వులు జా రీ చేసారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మా ట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం తన వంతు భాధ్యతతో నిరంతరంకృషి చేస్తానని అన్నారు. తన నియామ కానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీ ర మోహన్, జిల్లా అధ్యక్షుడు ఆదేపు శంకర్ లకు రాజేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన స్వామి



**పెద్దపల్లి రూరల్, నవంబర్ 03(నినాదం న్యూస్):**
ట్రాఫిక్ కానిస్టేబుల్ నుండి సివిల్ ఏఎస్సై గా పదోన్నతి పొందిన ఈదునూరి స్వామీ ని ఆదివారం ఆయన నివాసంలో మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం, పట్టణ అధ్యక్షుడు కండే కరుణాకర్, దళిత సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

## సామాజిక వేత్త, రక్తదాన సందానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు
# జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం



సామాజిక వేత్త, రక్తదాన సందానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం అందజేస్తున్న ఆ సంస్థ చైర్మన్ కామిశెట్టి రాజు

**కోరుట్ల, (నినాదం న్యూస్) :** అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ మహానంది 2024 అవార్డుల ప్రధానోత్సవం హన్మకొం డలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు జాతీయ సేవా రత్న- 2024అవార్డు చైర్మన్ కామిశెట్టి రాజు అందజేశారు. చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు రక్తదానం చేయించడంలో ముందున్న కటుకం గణేష్‌ను అవార్డుతో సత్కరించామని తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని,అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు పేర్కొన్నారు.

## పల్లెలను కమ్మేసిన పొగమంచు...

నినాదం



శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పొగమంచు కురియడం సర్వసాధారణమే. కానీ అటవీ ప్రాంతాల్లోని పల్లెల్లో మాత్రం పొగమంచు మరింత ఎక్కువగా ఉంటుంది. తెల్లవారు జాము నుంచి సూర్యోదయం వరకు పొగ మంచు పల్లెలను కమ్మేస్తుంది. ఆదివారం తెల్లవారు జామున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం మండలంలోని పలు అటవీ గ్రామాలను పొగమంచు కమ్మేసింది. ఇండ్లు, రహదారులు కన్పించకుండా పొగమంచుతో నిండిపోయింది. ఈ క్రమంలో పొగమంచులో నుంచి సూర్య భగవానుడు బయటికి వస్తున్న దృశ్యాన్ని "నినాదం" కెమెరా క్లిక్ మనిపించింది..

– అజ్మీరా డాకు నాయక్ జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, నినాదం న్యూస్:

## ఉద్యోగుల సహకారంతోనే...
# రాష్ట్ర అభివృద్ధి

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి
- సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన ఆత్మీయ సమ్మేళనలో పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి



**ఖమ్మం, నవంబర్ 03( నినాదం న్యూస్):** ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. ఆదివారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో లిరాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలులి ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ లు ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు. గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ, గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని, సర్వీస్ రూల్స్ లేవని , ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు. రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశిష్టంగా అలరించాయి. జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి. హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులకు సీఎం ఆశీర్వాదం



హన్మకొండ జిల్లా మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో ఆదివారం తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, సుజాత దంపతుల కూతురు వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదం అందజేశారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొని నూతన వధూరులను ఆశీర్వదించారు.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో నినాదం:

### జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో సదరన్ కరపత్రం ఆవిష్కరించిన ఎంపీ ఈటెల రాజేందర్




**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె కె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే సదర్ మహోత్సవం కరపత్రంను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 10వ తేది నా జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లో నిర్వహిస్తున్న సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా సదర్ కరపత్రం విడుదల చేయించి వారికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సోదరులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సదరన్ ఉత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య యాదవ్, సత్యనారాయణ యాదవ్, జగదీష్ యాదవ్, రాజు యాదవ్, ఆంజనేయులు యాదవ్, బీరప్ప, నాగరాజు యాదవ్, రాజు, శ్రీకాంత్ యాదవ్, రవి యాదవ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## 'కిల్లర్'తో రొమాన్స్ చేయనున్న 'జ్యోతి పూర్వజ్'

పలు సూపర్ హిట్ సీరియల్స్, సినిమాల్లో నటించి పాన్ ఇండియా వీక్షకుల ఆదరణ పొందడంతో పాటు సోషల్ మీడియాలో ఎంతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్. ఆమె ప్రధాన పాత్రలో "శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఏయు అండ్‌ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. పూర్వాజ్ "కిల్లర్" చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ సినిమా నుండి ఈ రోజు "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ నుంచి జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ తో పాటు మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. "కిల్లర్" మూవీ మోషన్ పోస్టర్ ఎలా ఉందో చూస్తే %-% చేతిలో గొడ్డలి పట్టుకున్న పవర్ ఫుల్ వుమెన్ రోబోను పరిచయం చేశారు. ఆ రోబో జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ గా మారడం ఆసక్తికరంగా ఉంది. జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ లుక్ లో ఆమె ఒక భుజానికి వెజిటేబుల్స్ బ్యాగ్, మరో చేతిలో గొడ్డలి పట్టుకుని ఉంది. అద్దంలో ఆమె రిఫ్లెక్షన్ పవర్ ఫుల్ వుమెన్ రోబోను చూపిస్తోంది. మోషన్ పోస్టర్ లో చూపించిన ఎలిమెంట్స్ అన్నీ "కిల్లర్" మూవీపై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి.

## తప్పు సరిదిద్దుకునే పనిలో పూజా హెగ్డే



ఆ మధ్య సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో సూపర్ ఫామ్‌లో కనిపించిన పూజా హెగ్డే సడన్‌గా స్లో అయ్యారు. వరుస ఫెయిల్యూర్స్‌తో అమ్మడి కెరీర్ గాడి తప్పింది. దీంతో అవకాశాలు కూడా చేజారాయి. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్ లోకి వస్తున్న ఈ బ్యూటీ, మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నారు. కొత్త ఏడాదికి కొత్త ప్లాన్‌తో సిద్ధమవుతున్నారు. రాధేశ్యామ్ రిలీజ్‌కు ముందు కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు పూజా హెగ్డే. ఆ మధ్య సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో సూపర్ ఫామ్‌లో కనిపిం చిన పూజా హెగ్డే సడన్‌గా స్లో అయ్యారు. వరుస ఫెయిల్యూర్స్‌తో అమ్మడి కెరీర్ గాడి తప్పింది. దీంతో అవకాశాలు కూడా చేజారాయి. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్ లోకి వస్తున్న ఈ బ్యూటీ, మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నారు. కొత్త ఏడాదికి కొత్త ప్లాన్‌తో సిద్ధమవుతున్నారు. రాధేశ్యామ్ రిలీజ్‌కు ముందు కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు పూజా హెగ్డే. కానీ ఆ ఫెయిల్యూర్ అరవింద ఆశలు ఆవిరి చేసేసింది. రాధేశ్యామ్ సూపర్ హిట్ అయితే పాన్ ఇండియా హీరోయిన్‌గా బిజీ అవ్వొచ్చని భావించిన బుట్టబొమ్మకు షాక్ తగిలింది. ఆ తరువాత నార్త్ సినిమాలు కూడా ఫెయిల్ అవ్వటంతో పూజా కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. కొంత కాలం సౌత్, నార్త్ ఇండస్ట్రీలో పూజ పేరే వినిపంచలేదు. ఈ పరిస్థితుల్లో తమిళ బుట్టబొమ్మకు మళ్లీ ఛాన్స్ ఇచ్చింది. ప్రజెంట్ సూర్య 44, దళపతి 69 సినిమాల్లో నటిస్తున్నారు పూజా హెగ్డే. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా తెరకెక్కుతున్న ఓ హిందీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తిరిగి ఆఫర్స్ వస్తుండటంతో కెరీర్ మీద ఫోకస్ పెంచిన పూజా హెగ్డే కొత్త స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారు. గతంలో తాను చేసిన తప్పులను ఎనలైజ్ చేసుకొని ఇక మీదట చేయబోయే సినిమాల విషయంలో ఆ తప్పులు జరగకుండా చూసుకుంటానని చెబుతున్నారు. నెక్స్ట్ ఇయర్ తన కెరీర్‌లో కొత్త టర్న్ రాబోతుందంటున్నారు బుట్టబొమ్మ.

## బాలయ్యతో నటించనున్న
# ప్రగ్యా జైస్వాల్



'కంచె' బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆమె బోల్డ్ ఫ్యాషన్ ఎంపికలు ఎప్పుడూ జనాలను ఆశ్చర్యపరుస్తుంటాయి. ట్రెడిషనల్‌లుక్‌లోను అమ్మడి స్పెషాలిటీనే వేరు. ఇటీవల లోదుస్తుల బ్రాండ్ల ప్రచారం లోనూ ప్రగ్యా స్పీడు పెంచేసింది. కెల్విన్ క్లెయిన్ లాంటి పాపులర్ బ్రాండ్‌కి ప్రచారం చేస్తుంది. ప్రతీసారీ ప్రగ్యా జైస్వాల్ బోల్డ్ ఫోటోషూట్లు అంతర్జాలంలో సంచలనంగా మారాయి. కానీ ఇప్పుడు దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రగ్యా ఫ్యాషన్ ఎంపికలు హాట్ టాపిక్ గా మారాయి. ఇటీవలే తన స్నేహితురాళ్లు రకుల్ ప్రీత్ సింగ్, మంచు లక్ష్మితో కలిసి దీపావళి పార్టీలో సందడి చేసింది ప్రగ్యా జైస్వాల్. ముంబైలో జరిగిన ఈ పార్టీలో స్నేహితులంతా ఫుల్‌గా చిల్ అయ్యారు. పార్టీ నుంచి ప్రగ్యా జైస్వాల్ ట్రెడిషనల్ అవతార్ కి సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## స్టార్‌ల రియాక్షనే కాదు...
# పబ్లిక్ రియాక్షన్ కూడా ముఖ్యమే.!



దళపతి విజయ్ ప్లానింగ్ మారిపోయిందా..? ఒప్పుకున్నలు పూర్తి చేసిన తర్వాతే రాజకీయాల్లోకి బిజీ అవుతాడని అభిమానులు అనుకున్నా.. ఉన్నట్లుండి తన ప్లానింగ్ మార్చేసుకున్నారా..? ఇకపై ఇటులు.. అటు రాజకీయాలు కలిపి బ్యాలెన్స్ చేయబోతున్నారా..? విజయ్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటి..? రాబోయే ఎన్నికలకు సంబంధించి వ్యూహమేంటి..? సినిమాలు చేస్తారా చేయరా.? దళపతి విజయ్ ప్లానింగ్ మారిపోయిందా..? ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేసిన తర్వాతే రాజకీయాల్లోకి బిజీ అవుతాడని అభిమానులు అనుకున్నా.. ఉన్నట్లుండి తన ప్లానింగ్ మార్చేసుకున్నారా..? ఇకపై ఇటులు.. అటు రాజకీయాలు కలిపి బ్యాలెన్స్ చేయబోతున్నారా..? విజయ్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటి..? రాబోయే ఎన్నికలకు సంబంధించి వ్యూహమేంటి..? విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి 8 నెలలు దాటిపోయింది. ఎప్పట్నుంచో ఆయన రాజకీయాల్లోకి వస్తారా రారా అనే ఆసక్తికరమైన చర్చ జరుగుతున్న వేళ.. తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించి వస్తున్నా అంటూ ప్రకటించారు విజయ్. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నారు విజయ్. తాజాగా ఆయన మొదటి రాజకీయ సభ భారీగా జరిగింది. తమిళనాట విజయ్ ఏం మాట్లాడినా రాజకీయాలకు ముడి పెడుతుంటారు.. అలాంటిది ఆయన ఏకంగా రాజకీయాల గురించే మాట్లాడితే అంతకంటే సంచలనం మరోటి ఉంటుందా..! ఇప్పుడిదే జరిగింది. తొలి రాజకీయ సభ ఇలా చెప్పారో లేదో.. అప్పుడే నేషనల్ వైడ్ ట్రెండ్ అవుతున్నారు విజయ్.

## సూపర్‌స్టార్ సీక్రెట్స్ చెప్పేసిన శ్రుతి హాసన్.!



పీర్ గ్రూప్‌తో పనిచేయడంలో ఓ కంఫర్ట్ ఉంటుంది. అదే సీనియర్లతో చేయడమంటే తెలియని టెన్షన్ ఉంటుంది. అయితే రిస్క్ చేయడం నాకు రస్క్ తిన్నంత ఈజీ అంటారేమో శ్రుతిహాసన్. అవకాశం వచ్చిన ప్రతిసారీ సీనియర్లతో జోడీ కడుతూ ప్రూవ్ చేసుకుంటూనే ఉన్నారు. లేటెస్ట్ గా తలైవర్ తో నటిస్తున్నారు ఈ బ్యూటీ.. ఇంతకీ సూపర్‌స్టార్‌తో నటించడం గురించి ఈ బ్యూటీ ఏమన్నారు.? లాస్ట్ సంక్రాంతి గుర్తుందా? బ్యాక్ టు బ్యాక్ లతో మెప్పించారు డేరింగ్ దివా శ్రుతి హాసన్. సుగుణ సుందరి అంటూ బాలయ్య పొడుగుతూ శ్రుతితో స్టెప్పులేశారు. నేను ఏజ్ గురించి అసలు పట్టించుకోను. స్క్రీన్ మీద కేరక్టర్లను జస్ట్ ఆ కేరక్టర్‌గా మాత్రమే చూస్తానంటూ తన స్టైల్‌లో క్లారిటీ ఇచ్చేశారు శ్రుతి. ఇప్పుడు మరో సారి సీనియర్ హీరోలతో లు చేయడం గురించి నోరు విప్పారు శ్రుతి. ప్రెజెంట్ ఆమె రజనీకాంత్‌తో కూలీ లో నటిస్తున్నారు.

## చిలకపచ్చ చీరలో ఈషా రెబ్బ



సాధారణంగా టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా మంది తెలుగమ్మాయి లు హీరోయిన్లుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలను కుంటారు. అందులో ఈషా రెబ్బ ఒకరు. ఈ ముద్దుగుమ్మకు మంచి ఫాలోయింగ్ ఉంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న అతి తక్కువమంది తెలుగమ్మా యిలలో ఈషా రెబ్బ ఒకరు. తెలుగు ప్రేక్షకులకు ఈ అమ్మడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అద్భుతమైన నటనతో సినీ ప్రియులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో వరుస ల్లో నటించి మెప్పించింది. చిన్న చిన్న ల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల ల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. అంతకు ముందు ఆ తర్వాత తో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ మూవీలోనూ మెరిసింది. ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్ కాగా.. సెకండ్ హీరోయిన్‌గా కనిపించింది ఈషా. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించిన ఈ అమ్మడు..

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741